కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 30 విశాఖపట్నం, 04 నవంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు



ఏపీలో ఇవాళ సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ జరిగింది. వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో మొత్తం 38 అంశాలకు ఆమోద ముద్ర పడింది. ఇందులో రాష్ట్రంలో కులగణన నిర్వహణ, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి నిర్ణయాలకు ఆమోదంతో పాటు పలు కీలక నిర్ణయాలు ఉన్నాయి. అలాగే ఉద్యోగులకు డీఏ పెంపుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. జగనన్న సురక్ష కార్యక్రమం అమలుపైనా కేబినెట్ చర్చించింది. (మిగతా 2లో)

## సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

### జగన్ కేసును ఎన్నాళ్లు నానుస్తారు



ఢిల్లీ: ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులపై వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీబీఐకి నోటీసులు జారీ చేసిన సుప్రీం.. కేసుల్లో విచారణ ఎందుకు ఆలస్యమవుతుందో చెప్పాలని (మిగతా 2లో)

## సంబరాల కేజీహెచ్‌లో
## పురుగులతో కూడిన రోగులకు అన్నం సరఫరా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 100 సంవత్సరాల సంబరాల్లో మునిగి తేలుతున్న ఆంధ్రామెడికల్ కాలేజీ అనుబంధ ఆసుపత్రి కింగ్‌జార్జి ఆసుపత్రి డొల్లతనం బయటపడింది. ఉపరాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ల సమక్షంలో శతాబ్ది ఉత్సవాలు ఒకపక్క జరుగుతుండగా ఆంధ్రామెడికల్ కళాశాల పేరు



ప్రఖ్యాతలు ప్రపంచ వైద్యరంగంలో ముద్ర వేసేలా జిల్లా కలెక్టర్ మల్లి ఖార్జున నాయకత్వంలోని ప్రభుత్వ యంత్రాంగం రాత్రిపగలు కష్టపడి విజయవంతం చేసేందుకు ఆంధ్రా మెడికల్ కాలేజీ కీర్తిప్రతిష్టల కోసం తాపత్రయపడుతుండగా కేజీహెచ్ ఆసుపత్రిలో ఇంటిదొంగలు తమబుర్రకు చేతికి పనిచెప్పి నిధుల దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన కింగ్‌జార్జి ఆసుపత్రి దక్షిణ భారతదేశంలోనే ఎంతో విశిష్టత గల వైద్యనిపుణులతో రోగులకు సేవలందించేవారు. గత పాలకులు ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి కేంద్ర ప్రభుత్వ నిధులతో కేజీహెచ్‌లో మౌలిక సదుపాయాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుండగా కేజీహెచ్‌లోని కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి నిధుల దోపిడీకి పాల్పడుతున్నారు.

**వైద్యం సంగతి దేవుడెరుగు :** - కనీసం రోగులకు అందించే ఆహారంలోనూ భారీ అవినీతి జరుగుతోంది. ఉప రాష్ట్రపతి, గవర్నర్లు ముఖ్య అధికారులు ఆంధ్రామెడికల్ కాలేజీ కళాశాల కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్న (మిగతా 2లో)

## మేము ప్రశ్నిస్తే చంద్రబాబుపై కేసు పెడతారా?



చిత్తూరు: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. (మిగతా 2లో)

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు: బుగ్గన

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించిందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. అయితే ఇదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం బాగోలేదని చెప్పారు. ఆర్థికంగా కష్ట కాలాన్ని ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ కారణం వల్లే జీతాలు, పెన్షన్లు (మిగతా 2లో)



## సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం!



అమరావతి: ఎన్టీఆర్ జిల్లాలో దళిత యువకుడు శ్యాంకుమార్‌పై దాడి ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ స్పందించారు. సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం జరిగిందని.. ఎస్సీ కమిషన్ చైర్మనే బాధితుడైతే దళితులకు రక్షణ ఎక్కడ (మిగతా 2లో)

## అంబికాబాగ్ రామాలయ ప్రాంగణంలో నేడు గాయత్రి హోమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లోకకళ్యాణమే సంకల్పంగా , కల్వకొలను చిత్తరంజన్ దాస్ స్మారక సేవా సంస్థ అధ్వర్యంలో ఈనెల 4 వ తేదీ శనివారం విశాఖపట్నంలో 'అంబికా భాఘ్, జగదాంబ జంక్షన్ వద్ద శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో' దైవీ శక్తుల ప్రేరణ ద్వారా సమస్త మానవాళికి శుభం కలగాలని సంస్థ సంకల్పించిన శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞములో భాగంగా సామూహిక 'గాయత్రీ మంత్ర హవనము, పూర్ణాహుతి జరుగునని సంస్థ గురుదేవులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామ చంద్ర మూర్తి గారు తెలిపారు.

కేవలం లోకకళ్యాణమే సంకల్పంగా సంకల్పించిన శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞములో సుమారు 3000 మంది నిత్య సంధ్యోపాసకులు నిత్యం జపం చేస్తున్నారని, దెవీ భాగవత అనుసారంగా జరుగుతున్న ఆ శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞానికి పంచాహ్నిక దీక్షతొ , సహస్రాధిక రుత్విక్కులు చతుర్వింశాత్మక కుండ హవనము , మండపారాధనలు, దీక్షా ధారణలు, సీతారామ కళ్యాణ మహొత్సవం , శ్రీ రామ పట్టాభిషెక మహొత్సవం , సాధు సమ్మెళనం , మహాపూర్ణాహుతి ఇత్యాది కార్యక్రమాలు అత్యంత వైభవంగా 2024 జూలై 27 నుంచి 31 వరకు ఐదు రోజుల కార్యక్రమంగా సప్త మొక్ష పురులలొ ఒకటై , ధర్మ మూర్తి ఐన ఆ శ్రీ రామ చంద్రుని జన్మ భూమి ఐన ఉత్తరప్రదెష్ రాష్ట్రములొని అయోధ్య పురి లొ నిర్వహించబడుతుందని తెలియచేస్తూ ఈ అయొధ్య కార్యక్రమనికి అందరూ ఆహ్వానితులె అని కూడా తెలియచెసారు .

సంస్థ అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సనాతన ధర్మ వ్యాప్తికై విశెష క్రుషి చెస్తూ అనెక ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చెపడుతుందని వాటిలొ అందరూ పాల్గొన వచ్చని తెలియచెసారు .

విశాఖపట్నం లో నవంబర్ 4 శనివారం జరుగబోయే కార్యక్రమానికి ఆస్తికమహాశయులందరూ హాజరయి అమ్మవారి తీర్థప్రసాదాలు తీసుకుని ఆ జగన్మాత అనుగ్రహం పొందాలని పిలుపునిచ్చారు.

వివరాలకు స్తానికి శ్రీ రఘునాథ్ సామరాజు గారిని కానీ సంస్థ ఫొన్ నెంబర్లు 9494877070, 9494877171 పై కానీ సంప్రదించవచ్చని తెలియచేసారు.

## అక్టోబర్‌లో శ్రీవారి హుండీ ఆదాయం ?..



తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తుంటారు. వారాంతరాల్లో అయితే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ప్రతీరోజు కొన్ని వేల మంది ఆ తిరుమలేశుడిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగి తేలుతుంటారు. ప్రతినెల శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో అక్టోబర్ మాసంలో శ్రీవారిని 21.75 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. (మిగతా 2లో)

## తొమ్మిదో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ ని నెరవేర్చని ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల 9వ వార్డు శాంతినగర్ అని పిలవబడే మెహర్ నగర్ ప్రాంతంలో, డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మిస్తానని గడచిన మూడు సంవత్సరాలు క్రితం స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ వాగ్దానం (మిగతా 2లో)


Shri KCDas
K. C. Das Memorial Charitable Trust,
H.No. 11-13-147, Road No. 3
Alakapuri Colony, Hyderabad - 500035

On Sri Shobhakruth Nama Samvatsara Aashwayuja Bahula Saptami, Saturday In the presence of Respected Guruji Brahmasri Kalvakolanu Sriramachandra Murthy garu
GAYATRI HAVANAM
for Achieving Universal Peace and Harmony
Saturday | 04th November 2023 | 05:30 A.M. onwards

Sri SitaRamachandra Swamy vari Devasthanam
Ambica Bagh, Jagadamba Center,
VISHAKHAPATNAM
All are invited...

## ఎబిపిఎమ్‌జెఎవై రిజిస్ట్రేషన్ కార్డుల లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో సచివాలయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని డీఎల్‌డీవో(డివిజన్ లెవెల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) మంజువాణి సూచించారు. శుక్రవారం పోతిరెడ్డిపాలెం,పులపర్తి గ్రామ సచివాలయాలను ఆమె సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎబి పిఎమ్జెఎవై కార్డు రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఒక్కో సచివాలయంకు 400కార్డులను పూర్తి చేయాలని కాబట్టి వారి లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలని,ఆరోగ్య శ్రీ యాప్ ప్రతీ ఒక్కరిచేత డౌన్లోడ్ చేయిపించి,ఇన్‌స్టాల్ చేయించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ,ఎ ఎన్ ఎమ్,వెల్ఫేర్, మహిళా పోలీసు ఉద్యోగులతో మాట్లాడుతూ సచివాలయాలలో అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సచివాలయాల్లో ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన పెంచాలని,సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్బీకేల్లో సేవలను రైతులను అడిగి తెలుసుకుని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి సమకూర్చిన యూనిఫామ్ ధరించని ఉద్యోగస్తులకు రోజుకు రూ.500లు అపరాధ రుసం వసూలు చేయాలని, మూమెంట్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.అలాగే తమకు నిర్దేశించిన సమయాలకు ఉద్యోగస్తులు కార్యాలయానికి హాజరవ్వడం లేదని ఆమెకు ఫిర్యాదు వచ్చిందని అలా వారంలో మూడు సార్లు ఆలస్యంగా వచ్చిన వారికి ఒక సాధారణ సెలవు రద్దు చేస్తూ మరలా ఆలస్యంగా వచ్చినట్లయితే జీతంలో కూడా కోత విధించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు,జె ఈ సోమశేఖర్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4,5 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శని ఆదివారం లలో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంపెయిన్ దినాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఈ రెండు రోజులు ప్రతి బూత్ లో బూత్ స్థాయి అధికారులు ఉ.10 గం.ల నుండి సా. 5 గం.ల వరకు బూత్ లో అందుబాటులో ఉంటారని, అర్హత గల ఓటర్లు వారి పేరు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది తెలుసుకోవచ్చని, అవసరమైతే ఫారం 6, 7, 8, ద్వారా ఓటు కొరకు లేదా మార్పు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి సొంత ఇంటి యజమానులు కావాలి: జమ్మాన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం ఏ.పి.టిడ్కో చైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా నేడు బలిజిపేట మండలం, అరసాడ గ్రామ ఎంపీటీసీ గారు,సర్పంచ్, మరియు కార్యకర్తల ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ నిర్మాణం పథకం క్రింద జరిగే ఇళ్ళ నిర్మాణ పురోగతి మరియు పెండింగ్ నిధుల విడుదలలో ఉన్నటువంటి సాంకేతిక సమస్యల పరిష్కారం చేసే దిశగా హౌసింగ్ అధికారులతోను మరియు క్షేత్ర స్థాయి నాయకులతో కలిసి ఇంటిటా వెళ్లి లబ్ధిదారులకు గృహ నిర్మాణం మరియు ప్రభుత్వం యొక్క ఆవశ్యకత పై అవగాహన కల్పించడం జరిగింది.

తదుపరి జగనన్న సురక్ష కార్యక్రమము లో పాల్గొని నిరుపేద ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించిన వైద్యులకు వారి యొక్క సేవలను గుర్తిస్తూ తన సొంత ఖర్చులతో జగనన్న జ్ఞాపికలను బహుకరణ కార్యక్రమములో పాల్గొని వారిని అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమము లో భాగముగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యతను ప్రభుత్వం స్వీకరించింది అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తరహాలోనే ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయమని ప్రజలకు తెలియజేయడం జరిగింది.

అదే విధంగా జగనన్న ప్రభుత్వం పేదలకు శాశ్వత గృహ నిర్మాణం కల్పించే దిశగా నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకము క్రింద కేటాయింపు చేసే స్థలాలలో తొందరగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి సొంత ఇంటి యజమానులు కావాలని లబ్ధిదారులకు పిలుపునివ్వడం జరిగింది..హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ గృహ నిర్మాణం పురగతిలో ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు ప్రభుత్వం తరుపున అందించవలసిన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.

పై ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ శ్రీమతి.ప్రభావతి రాజు, మాజీ సర్పంచ్, జగదీశ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## హాకీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించిన అధికారులు నాయకులు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి లో తే 03-11-2023ది నుండి 05-11-2023 ది వరకు స్థానిక హైస్కూలు క్రీడామందిరం , హాకీ మైదానాలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్, సెలక్షన్ లకు నాయకులు అధికారులు ఘనంగా ప్రాంభమైనవి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ తెలియజేశారు. దీనిలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 67 కమిటీలను ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తో ఏర్పాటు చేయడం జరిగిందని, 67 వ అండర్ 17 బాలబాలికలు జట్లు ఈ పోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి లో13జిల్లాలనుండి మొత్తం 470 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని,దీనికోసం 39 మంది కోచ్ మేనేజర్లు ఉంటారని అన్నారు.

బాలికలకొరకు స్థానిక హైస్కూలు క్రీడాప్రాంగణం లో ఈ పోటీలను నిర్వహించనుండగా, బాలురు హాకీ పోటీలను స్థానిక హాకీ క్రీడాప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. మూడవతేదీన ఉదయం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి ఈపోటీలకు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్. వెంకటలక్ష్మి జడ్పీటీసీ సభ్యులు కాసులమ్మ ఎం పీపీ వై రత్నం వీసం రామకృష్ణ కొప్పిశెట్టి వెంకటేష్ తోట నగేష్ కోసూరి శ్రీను మేడేటి శంకర్ వీసం నానాజీ తదితర అతిరథ మహారథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో నోడల్ హెచ్. ఎమ్. వేమగిరి నూకరాజు, కోడి శ్రీనివాసరావు, రాణిలలిత, నారాయణ రావు లతోపాటు ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శనివారం 04-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : బ. సప్తమి రా. 01.27

నక్షత్రం : పునర్వసు ఉ. 09.18

వర్జ్యం : ప. 02.00 ల 03.44

## ఏపీలో 'మసాలా కారం' మసాలా మిక్స్‌ను లాంచ్ చేసిన ఐటిసి ఆశిర్వాద్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రాంతాలలో సుగంధ ద్రవ్యాల విభాగంలో ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటైన ఆశిర్వాద్ స్పైసెస్, తన తాజా సమర్పణగా, ఆశిర్వాద్ మసాలా కారంఅందిస్తుంది. ప్రతి వంటగదిలో రుచి, సౌలభ్యాలను పునర్నిర్వచించే విధంగా బహు ఉపయోగాల మసాలా మిక్స్‌ను పరిచయం చేస్తోంది. వారసత్వం, ఆధునికత మధ్య అంతరాన్ని తగ్గించే సంప్రదాయ సుగంధ ద్రవ్యాల యొక్క అసాధారణమైన కలయికగా ఈ సమున్నతమైన ఆంధ్రా మసాలా మిక్స్ రూపొందింది. మసాలా కారం ఇంట్లో తయారుచేసిన ఆహారం యొక్క రుచిని కాపాడుతూనే, భోజనం రుచిని పెంచుతుందని మీకు హామీ అందిస్తుంది.

ఆంధ్రా వంటల వారసత్వం, తెలుగువారి గృహాలలో 'కూర కారం' సృష్టించే కాలాతీత సంప్రదాయం నుండి స్ఫూర్తిదుతూ, ITC ఆశిర్వాద్ స్పైసెస్ నేటి వంటశాలల డిమాండ్‌లకు అనుగుణంగా మసాలా కారానికి కొత్త శోభను అందిస్తున్నాయి. ఆశిర్వాద్ మసాలా కారం అనేది మిరపకాయ, వెల్లుల్లి, జీలకర్ర, కొత్తిమీర, కరివేపాకులను కలిగి ఉన్న సాంప్రదాయ సుగంధ ద్రవ్యాల యొక్క ప్రత్యేకమైన మిశ్రమం, అలాగే ఈ ప్రాంతంలోని రైతుల నుండి నైతికత ప్రకారం సేకరించబడింది.

పీయూష్ మిశ్రా, బిజినెస్ హెడ్, స్పైసెస్, ITC Ltd., ఈ లాంఛ్ గురించి మాట్లాడుతూ," ఆశిర్వాద్ స్పైసెస్‌లో, పాకశాస్త్ర వారసత్వాన్ని సంరక్షించడం రుచులకు మించి విస్తరించిన అంశమని మేము గుర్తించాముబీ ఇది సంప్రదాయం, నిమగ్నత మరియు వంటగదిలో సౌలభ్యాన్ని కలిగి ఉంటుంది. మేము ప్రత్యేకంగా అందిస్తున్న కొత్త ఆశిర్వాద్ మసాలా కారం, మేము ఎంతో జాగ్రత్తగా రూపొందించిన మిశ్రమం కాగా, ఇది వినియోగదారుల ప్రాధాన్యతలను అందుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్ల జెడ్‌పి ఛైర్మన్ హర్షం



**విజయనగరం:** రాష్ట్రంలో పనిచేస్తున్న అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రి మండలికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని లోపాలను ఎత్తి చూపి, దిశానిర్దేశం చేసే జర్నలిస్టులు, వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి, వారికి కూడా సొంత ఇంటి భాగ్యాన్ని కల్పించేందుకు నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు.

వివిధ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, ప్రజాస్వామ్య మనుగడకు మూల స్థంభాలైన పాత్రికేయుల సంక్షేమానికి కూడా ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టులకు ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ అభినందనలు తెలియజేశారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## సంబరాల కేజీహెచ్‌లో పురుగులతో కూడిన రోగులకు అన్నం సరఫరా





భయం కూడా లేకుండా రోగులకు ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టరు పురుగులతో కూడిన ఆహారం ప్రతీరోజు రోగులకు సరఫరా చేస్తున్న వైనం బయటపడింది. రెండురోజుల క్రితం ఒకమహిళ తెల్లపురుగులతో కూడిన ఆహారాన్ని నేరుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ అశోక్‌కుమార్ ఛాంబర్‌లోనికి తీసుకువచ్చి అధికారులకు చూపించేవరకు ధృతరాష్ట్రుడి పాలన మాదిరిగా అధికారుల్లో చలనం లేకుండా పోయింది. నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్నారని పురుగులతో కూడిన భోజనాన్ని మేము తినలేమని రోగులు గొడవ చేసిన తరువాత జిల్లా ఆహార భద్రత విభాగం అధికారులు స్పందించకపోవడం విచారకరం. కేజీహెచ్‌లో పురుగులతో కూడిన ఆహారంపై మీడియాలో కథనాలు వచ్చిన తరువాత అధికారులు కేజీహెచ్‌లో డైట్ సరఫరా చేసే కాంట్రాక్టరుపై చర్యలకు పూనుకున్నారు. అతని క్యాంటీన్‌లో ఉన్న 16 రకాల ఆహారపదార్థాలను విశాఖ రీజనల్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీకి పరిశీలన కోసం పంపించారు. గతంలో కూడా అనేక ఫిర్యాదులు వచ్చిన అధికారులు కాంట్రాక్టర్లవైపే మొగ్గు చూపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో ప్రధాన అంశం రాష్ట్రంలో కులగణన. రాష్ట్రంలో బీసీల జనాభా తేల్చేందుకు కులగణన చేపట్టాలని గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 15 నుంచి కులగణన చేపట్టాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయానికి ప్రభుత్వం ఇవాళ ఆమోద ముద్ర వేసింది. ఎన్నికల వేళ దేశంలో ఇండియా కూటమి కులగణన హామీ ఇస్తున్న వేళ వైసీపీ సర్కార్ కూడా దీని అమలుకు సిద్ధమవుతోంది. అణగారిన కులాల అభ్యున్నతికి కులగణన ఉపయోగపడుతుందని సీఎం జగన్ కేబినెట్ భేటీలో తెలిపారు.

మరోవైపు రాష్ట్రంలో 19 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడుల ప్రతిపాదనలకు తాజాగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలకు కేబినెట్ ఇవాళ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు 70 వేల ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులకు మూడు సెంట్ల చొప్పున భూమి ఇచ్చేందుకు కూడా కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అటు దేవాలయాల ఆదాయ పరిమితుల ఆధారంగా కేటగిరీల్లో చేయబోయే మార్పులకు ఆమోదం తెలిపింది.

అలాగే టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్ 1 పోస్టు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న జననన్న సురక్ష కార్యక్రమంపై కేబినెట్ లో చర్చించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని మంత్రులు తెలిపారు. దీంతో కేబినెట్ దీనికి అభినందలు తెలిపింది. అలాగే ఇందులో మంత్రులు చురుగ్గా పాల్గొనాలని సీఎం జగన్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

కర్నూలులో నేషనల్ లా వర్సిటీకి మరో 100 ఎకరాల భూ కేటాయింపునకు మంత్రివర్గం అమోదముద్ర వేసింది. పరిశ్రమలకు కొత్త భూ కేటాయింపు విధానం, కర్నూలు జిల్లాలో 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. పోలవరం నిర్వాసితుల ఇళ్ల పట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపునకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్‌పై రాయితీ వచ్చేందుకు ఆమోదం తెలిపింది.

పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో పరిశ్రమల ఏర్పాటు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. నంద్యాల, కడప జిల్లాల్లో ఎక్రెన్ ఎనర్జీకి 902 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 5,400 ఎకరాల భూమి కేటాయింపునకు నిర్ణయం తీసుకుంది. పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మున్సిపాలిటీలో రూ.8కోట్ల రుణ సేకరణకు అనుమతించాలని కేబినెట్‌కు పురపాలక శాఖ ప్రతిపాదించింది.

## సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

ప్రశ్నించింది. రఘురామ వేసిన కేసుల బదిలీ పిటిషన్‌ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని ఆదేశించింది. జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి సహా ప్రతివాదులకు నోటీసులు జారీచేసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది.

పదేళ్లుగా నత్తనడకన సాగుతున్న అక్రమాస్తుల కేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. "సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటివరకు 3,041 సార్లు వాయిదా పడ్డాయి. వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశం సీబీఐలో కనిపించట్లేదు. ఇందులో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్‌కు ఇష్టానుసారం వాయిదాలు కోరే స్వేచ్ఛనిచ్చారు. దీనివల్ల ఈ కేసుల విచారణకు అంతు లేకుండా పోతోంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తుంటే కేసుల విచారణ ప్రారంభమయ్యే పరిస్థితే కనిపించట్లేదు. అందువల్ల సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని వీటి విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలి" అని రఘురామ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అక్రమాస్తుల కేసులో జగన్‌కు సుప్రీం నోటీసులు జారీ చేసింది. జగన్‌తో పాటు సీబీఐకి కూడా ఉన్నతన్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. జగన్ కేసులకు సంబంధించి దాఖలైన పిటీషన్‌పై ఈరోజు (శుక్రవారం) సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఇందులో భాగంగా జగన్ అక్రమాస్తుల కేసులో విపరీతమైన జాప్యం ఎందుకు జరగుతుందని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సీబీఐకి కోర్టు ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ జనవరికి వాయిదా వేసింది. ఈ కేసులో ప్రతివాదులందరికీ సుప్రీం నోటీసులు జారీ చేసింది.

## డిసెంబర్ 23వ తేదీన శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి

9 కేంద్రాల్లో జారీ చేయనుంది. 10 రోజుల గానూ 4.25 లక్షల ఎస్డీ టోకెన్లను భక్తులకు జారీ చేయనుంది.

### అక్టోబర్‌లో శ్రీవారి హుండీ ఆదాయం ?..

శ్రీవారికి హుండీ ద్వారా రూ.108.65 కోట్ల ఆదాయం వచ్చింది. అలాగే 1.05 కోట్ల లడ్డులను భక్తులకు టీటీడీ విక్రయించింది. 47.14 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మొత్తం 8.30 లక్షల మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## తొమ్మిదో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ ని నెరవేర్చని ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్

చేసి నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో స్థానిక నివాసం ఉంటున్న ప్రాంతీయ కాకుండా అదే ప్రాంతంలో ఉంటున్న భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాదారులు, స్థానిక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

2019 వ సంవత్సరం 9వ వార్డులో నిర్మించిన మెహర్ బాబా మందిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ స్థానిక ప్రజల కోరిక మేరకు డ్రైనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఈనాటికి కూడా హామీ నెరవేర్చకపోవడంతో నిరాశపడుతున్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి డ్రైనేజ్, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

## మేము ప్రశ్నిస్తే చంద్రబాబుపై కేసు పెడతారా?

రాష్ట్రంలో బీజేపీ లేవనెత్తిన ప్రశ్నలపై చంద్రబాబు నాయుడుపైన కేసులు కడుతున్నారన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తోందని మండిపడ్డారు. తాము లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఇతరుల మీద కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యంపై తాము లేవనెత్తిన ప్రశ్నలు సమాధానం చెప్పే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కలిసి పోటీ అంశంపై అగ్రనాయకులు చూసుకుంటారని తెలిపారు. మిగిలిన పొత్తులు సాధారణంగా ఎన్నికలు రెండు నెలలు ముందు అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ట్రాక్టర్లు పెద్దపెద్ద జేసీబీలతో నదుల్లో ఇసుక మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు తమ పార్టీ నిజమైన సామాజిక న్యాయం చేస్తోందని.. సబకే సాత్, సబకే వికాస్‌తో ముందుకెళ్తున్నామని పురందేశ్వరి పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు: బుగ్గన

ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో రాబడి పెరిగిందని, తలసరి ఆదాయం పెరిగిందని భూమన తెలిపారు. ఇప్పటి వరకు ఏపీకి ఉన్న అప్పు గత 60 ఏళ్లలో చేసిందేననిశా% వైసీపీ ప్రభుత్వంలో చేసింది కాదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఫొరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. అప్పుల లెక్కలను చెప్పింది కేంద్ర ప్రభుత్వం, కాగ్ అని కాగ్ ఇచ్చిన లెక్కలపై మళ్లీ ఫొరెన్సిక్ ఆడిట్ ఏమిటని ప్రశ్నించారు. కాగ్ లెక్కలను కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించిందని చెప్పారు.

## సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం!

అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలికాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్‌ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగు గంటల పాటు చిత్రహింసల పాలు చేయగా... దాహం వేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ బాబు ఈ ప్రభుత్వంలో తానే బాధితుడ్ని అని వాపోవడం... జగన్ జమానాలో దళితులపై అణచివేత చర్యలకు పరాకాష్ట అంటూ లోకేష్ వ్యాఖ్యలు చేశారు.

వి-శాఖ సమాచారమ్

శనివారం 04-11-2023

# కార్తీకమాసం - ప్రాముఖ్యత

శివకేశవులకు ప్రీతికరమైన కార్తీకమాసం ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది. క్షీరాబ్ది ద్వాదశి, కార్తీక పౌర్ణమి, జ్వాలాతోరణం సహా కార్తీకమాసంలో ముఖ్యమైన రోజులివే...

ఏటా దీపావళి మర్నాడే కార్తీకమాసం ప్రారంభమవుతుంది. కానీ ఈ ఏడాది దీపావళి మర్నాడు కాకుండా రెండో రోజు నుంచి కార్తీకమాసం మొదలవుతోంది. సూర్యోదయానికి పాడ్యమి ఉన్న తిథే నెల ప్రారంభానికి సూచన. ఎందుకంటే కార్తీక స్నానాలు చేసేది బ్రహ్మముహూర్తంలోనే కదా.. అందుకే నవంబరు 12 దీపావళి మర్నాడు నవంబరు 13 సోమవారం సూర్యోదయానికి అమావాస్య ఉంది. అందుకే నవంబరు 14 మంగళవారం సూర్యోదయం సమయానికి పాడ్యమి ఉండడంతో ఆ రోజు నుంచి ఆకాశదీపం ప్రారంభమవుతోంది. అంటే నవంబరు 14 మంగళవారం నుంచి కార్తీక మాసం మొదలవుతోంది.

2023 నవంబరు 14 మంగళవారం కార్తీకమాసం ప్రారంభం పాడ్యమి

నవంబరు 15 బుధవారం యమవిదియ - భగినీహస్త భోజనం

నవంబరు 17 శుక్రవారం నాగుల చవితి

నవంబరు 20 కార్తీకమాసం మొదటి సోమవారం, కార్తావీర్యజయంతి

నవంబరు 22 యాజ్ఞవల్క్య జయంతి

నవంబరు 23 మతత్రయ ఏకాదశి

నవంబరు 24 శుక్రవారం క్షీరాబ్ది ద్వాదశి

నవంబరు 26 ఆదివారం జ్వాలా తోరణం

నవంబరు 27 సోమవారం - కార్తీకమాసం రెండో సోమవారం, కార్తీకపూర్ణిమ 2023)

డిసెంబరు 04 కార్తీకమాసం మూడో సోమవారం

డిసెంబరు 11 కార్తీకమాసం నాలుగో సోమవారం

డిసెంబరు 13 బుధవారం పోలి స్వర్గం

కార్తీకమాసం నెలరోజులూ అత్యంత నియమనిష్టలతో ఉంటారు. కార్తీమాసం నియమాలు పాటించేవారు కేవలం శాఖాహారం మాత్రమే తీసుకోవాలి. చలిగాలులు పెరిగే సమయం కాబట్టి ఈ నెలలో పేదలకు, అనాథలకు స్వెట్టర్లు, దుప్పట్లు, కంబళ్ళు దానం చేస్తే శివ కేశవుల అనుగ్రహం లభిస్తుంది. దానధర్మాలు గోప్యంగా చేసినవాటికి ఎక్కువ ఫలితాలు ఉంటాయన్నది గుర్తుంచు కోవాలం టారు పండితులు.

కార్తీకమాసంలో ఈ పనులు ఎంత తగ్గించు కుంటే అంత మంచిది.

లైంగిక వాంఛలు పెంచే ఉల్లి, వెల్లుల్లి,మద్యం, మాంసానికి దూరంగా ఉండాలి.

కనీసం ఈ నెల రోజులు ఓ నియమంలా పాటిస్తూ పాపపు ఆలోచనలు, ఒకరికి ద్రోహం చేయాలనే ఆలోచనలు మానేయాలి

విశ్వాసం ఉంటే దేవుడిని పూజించండి లేదంటే మానేయండి... దైవదూషణ మాత్రం చేయకండి

దీపారాధనలకు తప్ప నువ్వుల నూనె ఇతరత్రా అవసరాలకు ఉపయోగించకండి

మినుములు తినకూడదు, నలుగుపెట్టుకుని స్నానం చేయకూడదు

కార్తీక వ్రతం పాటించేవారు ఆ వ్రతం చేయని వారి చేతి వంట తినకూడదు

స్కంద పురాణంలో ఇలా ఉంది.

**"న కార్తీక నమో మాసః న దేవం కేశవాత్పరం!**
**నచవేద సమం శాస్త్రం న తీర్థం గంగాయాష్ఠమమ్"**

"కార్తీక మాసానికి సమానమైన మాసము లేదు. శ్రీ మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్ధము లేదు." అని అర్ధం.

కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. కార్తీక పురాణంలో కార్తీక సోమవారం, జ్వాలాతోరణం మహాశివుడి ప్రాముఖ్యతను తెలియజేస్తే బలి పాడ్యమి, ఏకాదశి, క్షీరాబ్ది ద్వాదశి శ్రీ మహావిష్ణువు ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. కార్తీక పురాణం లో కూడా మొదటి 15 అధ్యాయాలు ఈశ్వరుడి ప్రాముఖ్యతను, ఆఖరి 15 అధ్యాయాలు శ్రీహరి ప్రాధాన్యతను తెలియజేస్తాయి.

## 15వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ సత్యవతి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, ఎలమంచిలి నియోజకవర్గం, అచ్చుతాపురం మండలం ఎం ఎస్ ఎం ఈ టెక్నా సెంటర్ నందు నెహ్రూ యువ కేంద్ర సంగతన్ (. ఎన్ వై కే ఎస్ ),ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు మరియు క్రీడ మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ సత్యవతి ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగి%శీ%ది.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఎన్ వై కేఎస్ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువత సంక్షేమ మరియు అభివృద్ధి,ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగా ట్రైబల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ద్వారా ముఖ్యంగా ఛత్తీస్ గడ్, జార?ండ్, ఒరిస్సా మహారాష్ట్ర మరియు బీహార్ లోని వామపక్ష తీవ్రవాదుల ప్రభావిత జిల్లాల్లో నివసిస్తున్న గిరిజన యువతలోని జాతీయ భావాలను సాంస్కృతిక భావాలను సామర్థ్యాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చే నిర్వహించబడిన సాంస్కృతిక నృత్యాలను ఆమె తిలకించారు అనంతరం టెక్నో సెంటర్ ప్రాంగణం నందు ఎంపీ దంపతులు మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రా సంగతన్ అధ్యక్షులు జి మహేశ్వరరావు , సీనియర్ జర్నలిస్ట్ నాగేశ్వరరావు, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి గారు, ఎన్వై కేఎస్ స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్ కాండ్రేగుల వెంకటరమణ గారు , ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్ లీల ప్రసాద్ గారు , ఎమ్మెస్ సీనియర్ ఇంజనీర్ డాక్టర్ విజయ్ కృష్ణ కాంత్ మరియు వివిధ రాష్ట్రాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# సాధారణ ఎన్నికలకు తగిన ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2024 సాధారణ ఎన్నికలకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు పోలీసు సూపరింటెండెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాబోయే ఎన్నికలకు సంబంధించి సమగ్ర వివరాలు ముందస్తు ఏర్పాట్లపై సీఈసీ సమీక్షించారు. అనకాపల్లి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న నియోజకవర్గాలు, ఏవీఎంలు, స్ట్రాంగ్ రూములు, ఓటర్ల జాబితా తయారు, తనిఖీలు, పోలింగ్ అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారుల నియామకం, ఓటర్ల నమోదుకు ప్రచారం, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలు, తలెత్తే సమస్యలపై తీసుకున్న చర్యలను గూర్చి జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు చేయబోయే బందోబస్తు ఏర్పాట్లు, జిల్లాలో ఉన్న శాంతిభద్రతల పరిస్థితులు దానిపై తీసుకున్న యాక్షన్ ప్లాన్ గూర్చి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ ఎస్.పి. విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరాభివృద్ధే జగనన్న ప్రభుత్వా లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 51 వ వార్డు ఉడా కాలనీ, రాజీవ్ నగర్, విద్యానగర్, మాధవధార, చిట్టిబాబు కాలనీ తదితర ప్రాంతాలలో సుమారు రూ.176.95 లక్షల వ్యయంతో తారు రోడ్ల, వి ఆర్ సి సి ప్రధాన కాలువలు, సీసీ రోడ్లు, సిసి కాలువల నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధికి వైయస్సార్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. 51 వ వార్డులో కార్పొరేటర్ విన్నపము మేరకు పలు అభివృద్ధి పనులకు జీవీఎంసీ నుండి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తో పాటు సంక్షేమ కార్యక్రమాల చేపట్టామని మేయర్ తెలిపారు. అలాగే ప్రజలకు కనీస అవసరాలు అయినా తాగునీరు విద్యుత్తు రోడ్లు కాలువలు పార్కులు అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని తెలిపారు.

# టీడీపీ విషయంలో నా అంచనా ఇదే



టీడీపీ అధినేత చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్ట్ కావడం తెలంగాణలో ఆ పార్టీ పోటీచేసే అంశంపై తీవ్ర ప్రభావం చూపింది. తెలంగాణ టీడీపీలో తీవ్ర కల్లోలం చెలరేగింది. చంద్ర"బాబు రాజమండ్రి జైల్లో ఉన్న సమయంలో.... తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయరాదని టీడీపీ హైకమాండ్ నిర్ణయం తీసుకోవడం, కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ టీడీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం తెలిసిందే.

దీనిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. తెలంగాణలో అసలు ఎక్కడా పోటీ చేయరాదని టీడీపీ నిర్ణయించుకోవడం 1982 తర్వాత ఇదే మొదటిసారి అని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ పతనానికి ఇది ప్రారంభం మాత్రమేనని స్పష్టం చేశారు. "నా అంచనా ప్రకారం 2024 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయాక తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పూర్తిగా నిష్క్రమిస్తుంది" అని విజయసాయిరెడ్డి వివరించారు.

## చంద్రబాబు రాకతో సంతోషంతో ప్రార్థనలు చేసిన తారామసీదు మత పెద్దలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 22వ వార్డు శివాజీ పాలెం తారా మసీద్ వద్ద ముస్లిం మత పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బెయిలు మీద బయటకు వచ్చిన సందర్భంగా, ఆయన ఆరోగ్యం కుదుటపడాలని, అతనిపై గవర్నమెంట్ నిర్దాక్షిణ్యంగా పెట్టిన కేసులన్నీ కొట్టేయాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాని కోరుకుంటూ ప్రార్థన నిర్వహించారు.. ఈ యొక్క కార్యక్రమంలో విశాఖ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బొట్టా వెంకటరమణ, 22వ వార్డు అధ్యక్షులు దువ్వి వెంకటస్వామి గారు, నాగూర్ మీరా, ప్రసాద్ గారు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు







# ఇంజనీరింగ్ విద్యార్థిని కిడ్నాప్

చిత్రహింసలకు గురిచేసిన ఆరుగురిపై కేసు నమోదైంది

**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్‌లోని కంచికచెర్ల గ్రామంలో ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులతో సహా ఆరుగురు వ్యక్తులు తమ సహవిద్యార్థిని కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేశారు.

విజయవాడ శివార్లలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన నిందితులు.. కాలేజీలో ఓ అమ్మాయితో స్నేహం చేస్తున్నారని ఆరోపిస్తూ బాధితురాలిని కిడ్నాప్ చేసి గుంటూరు తీసుకెళ్లి కొట్టి వదిలేశారు.

బాధితురాలు కంచికచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగంలోకి దిగారు.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) అజితా వాజెండ్ల మాట్లాడుతూ కాలేజీ నుంచి సర్టిఫికెట్లు తీసుకునేందుకు వచ్చిన నిందితులు బాధితురాలిని చూడగానే ప్రతీకారం తీర్చుకోవాలని ప్లాన్ చేశారని డిప్యూటీ కమిషనర్ (డీసీపీ) అజితా వాజెండ్ల తెలిపారు. అప్పుడు ఒకరు అమ్మాయితో సన్నిహితంగా మెలగడం కోసం వారు గొడవ పడ్డారు.

**నిశ్చితార్థం చేసుకున్న కారు నిందితుడు**

నిందితులు నేరం చేయడానికి కారుతో నిమగ్నమై, బాధితుడిని వాహనంలోకి ఎక్కించి, గుంటూరుకు తీసుకెళ్లి, అక్కడ వారు అతన్ని కొట్టి వదిలేశారు.

ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులే ఈ నేరానికి పాల్పడ్డారు. వీరంతా గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన వారని డీసీపీఅజితా వాజెండ్ల తెలిపారు.

"పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాలను అనుసరించి, సెక్షన్ 363 ఐపీసీ (కిడ్నాప్) మరియు ఎస్‌సి మరియు ఎస్‌టి (అట్రాసిటీల నిరోధక చట్టం, 1989 కింద కేసు నమోదు చేయడం జరిగింది.

జాతీయ రహదారిపై ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, కిడ్నాప్ పై టోల్ గేట్ సిబ్బందితో విచారణ జరుపుతున్నామని నందిగామ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) కె. జనార్దన్ నాయుడు తెలిపారు.

"బాధితురాలి పరిస్థితి నిలకడగా ఉంది. ఫిర్యాదుదారు చేసిన కొన్ని ఇతర ఆరోపణలపై కూడా మేము విచారిస్తున్నాము, "అని జనార్దన్ నాయుడు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని అన్నారు.

నిందితుడు బాధితురాలిపై మూత్ర విసర్జన చేశాడన్న ఆరోపణలపై కూడా విచారణ జరుపుతున్నారు.

# నకిలీ సంఘాలను సృష్టించి.. రూ.2కోట్లు స్వాహా..



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పొదుపు మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ సంఘాలను సృష్టించి రూ.కోట్ల సొమ్ములు పక్కదారి పట్టించిందామె. దీనికి వైఎస్సార్ క్రాంతి పథంలో (వైకేపీ) దిగువ సిబ్బంది సహకారం అందించారు. బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఈ అక్రమ బాగోతంపై చేపట్టిన విచారణలో గ్రామైక్య సంఘం (వీవోఏ) అధ్యక్షురాలు మంగతాయారు మాయాజాలాన్ని చూసి అధికారులే విస్తుపోతున్నారు. నకిలీ స్వయం సహాయక సంఘాలకు బంధువులను లీడర్లుగా పెట్టి, పాత సంఘాల పేర్లను చేర్చి, ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు ఖాతాలు మార్చి పొదుపు రుణాల పేరుతో సుమారు రూ. 2 కోట్లకు పైగా మస్కా కొట్టారు. ఈ వ్యవహారంలో వైకేపీ, బ్యాంకు అధికారులు మంగతాయారుతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నకిలీ వెలుగులో వచ్చిన తర్వాత నుంచి ఆ వీవోఏ అధ్యక్షురాలు కనిపించడం లేదని బాధిత మహిళలు చెబుతున్నారు. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్న వేళ అధికార పార్టీ నాయకుడొకరు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది.

**బ్యాంకర్ల పాత్రపైనా అనుమానాలు..**

అనకాపల్లి మండలంలో సత్యనారాయణపురంలో చోటుచేసుకున్న ఈ నకిలీ కుంభకోణం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అప్పటికే ఒక బ్యాంకులో రుణాలు పొందిన పొదుపు సంఘం పేరుతో నకిలీ గ్రూపులను ఏర్పాటు చేశారు. 'ఆ సంఘానికి పాత బ్యాంకులో సరిగ్గా రుణాలు ఇవ్వడం లేదు, మీరు ఎక్కువ రుణం ఇస్తామంటే మీ బ్యాంకులోకి వారి ఖాతాను బదిలీ చేస్తామ'ని చెప్పి ఇతర బ్యాంకు అధికారులను మభ్యపెట్టారు. కొత్త ఖాతాలు వస్తున్నాయని ముందువెనుక చూడకుండా పొదుపు రుణాలను అమాంతంగా పెంచి యానిమేటర్ మంగతాయారు చెప్పిన వారి ఖాతాలకు సొమ్ములు వేసేశారు. రూ.5 లక్షలు ఇవ్వాల్సిన సంఘానికి రూ.15 నుంచి రూ.20 లక్షలు రుణాలు ఇవ్వడంతో బ్యాంకు అధికారులు మంగతాయారుతో కుమ్మక్కయ్యారా అని విచారణాధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకు ఖాతాను మార్చినప్పుడు పాత బ్యాంకు నుంచి ఎన్‌వోసీ సమర్పించాలి. అప్పుడే కొత్తబ్యాంకు ఆ ఖాతాదారుకి రుణాలు ఇవ్వాలి. ఇక్కడ అలా జరగలేదు ఎన్‌వోసీ లేకుండానే నకిలీ సంఘాలకు రూ.లక్షల్లో రుణాలు ఇచ్చేశారు. ఇప్పటివరకు ఆరు నకిలీ సంఘాలతో సుమారు రూ.2 కోట్ల వరకు స్వాహా చేసినట్లు గుర్తించారు.

**వైకేపీ అధికారుల సహకారం..**

ఒక గ్రూపు ఏర్పాటు నుంచి రుణాలు పొంది..తిరిగి వాయిదాలు కట్టేవరకు సీసీ, ఏపీఎం, ఏపీడీ పర్యవేక్షణ ఉంటుంది. పొదుపు రుణం పొందాలంటే ముందు స్థానిక సీసీ, ఏపీఎం ఆమోదం ఉండాలి. ఈ నకిలీ సంఘాలు ఏర్పాటు, రుణాలు పొందడంలో వీవోఏ ఒక్కరే ఇంత మొత్తంలో సొమ్ములు పక్కదారి పట్టించడానికి అవకాశం లేదు. వైకేపీ సిబ్బంది సహకారం అందించినట్లు తెలుస్తోంది. పొదుపు సంఘాల సభ్యులతో నెలవారీ సమావేశాలు పెట్టి వారి ఆయా సంఘాల పనితీరుపై అవగాహన కల్పించాల్సిన ఏపీడీ, ఏసీ స్థాయి అధికారులు ఆ విధులు మర్చిపోయారు. దీంతో దిగువస్థాయి సిబ్బంది సహకారంతో బ్యాంకు అధికారులను తమ తోవలోకి తెచ్చుకుని రూ.కోట్లలో కొట్టేశారు.. విచారణలో బాధిత మహిళలు అక్రమాలను వెల్లడించకుండా డీఆర్‌డీఏ అధికారులు బెదిరించడం చూస్తుంటే తమశాఖ సిబ్బందిని వెనకేసుకుని వస్తున్నారనే అనుమానం కలుగుతోందని సీపీఎం నాయకులంటున్నారు.

**ఇంటి పత్రాలు మార్చేసి..**

నకిలీ సంఘాల పేరుతో సొమ్ములు స్వాహా చేసిన మంగతాయారుని అడ్డదారిలో రక్షించేందుకు అధికార పార్టీ నాయకుడొకరు రంగంలోకి దిగారు. అవినీతి బాగోతం వెలుగులో వచ్చిన తర్వాత ఆమె నుంచి రూ.కోట్ల రికవరీ చేస్తారని పసిగట్టారు. ఆమె పేరున ఉన్న ఇంటి పత్రాలను మార్చేసుకున్నట్లు తెలిసింది. వీవోఏకి గతంలో అప్పు ఇస్తే తీర్చలేదని, అందుకే స్వాధీనం చేసుకున్నానని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులకు కూడా ముందే చెప్పినట్లు సమాచారం. అయితే వీవోఏ నుంచి రికవరీ చేయకుండా ఉండడం కోసమే డ్రామా నడుపుతున్నారని అక్రమార్కురాలికి అధికారపార్టీ నేతలు కొమ్ముకాస్తున్నారని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ ఆరోపించారు. గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని చిట్టాలు విప్పే మంత్రి అమర్‌నాథ్ సొంత నియోజకవర్గంలో అవినీతి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి వద్ద ప్రస్తావించగా వీవోఏ ప్లాన్ ప్రకారం అవినీతికి పాల్పడినట్లు గుర్తించామన్నారు. ఇందులో కిందిస్థాయి సిబ్బంది ప్రమేయం, పర్యవేక్షణ అధికారులు, బ్యాంకర్ల నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. బాధ్యులందరిపైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కూరగాయల మార్కెట్‌ను మరో ప్రాంతానికి తరలించే ప్రసక్తేలేదు



**అడయార్(చెన్నై):** కోయంబేడు కూరగాయల మార్కెట్‌ను మరో ప్రాంతానికి తరలించే ప్రసక్తేలేదని, ప్రస్తుతం ఈ మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందులో భాగంగా ఈ మార్కెట్‌లోని చెత్తను ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులతో తొలగించేందుకు చర్యలు చేపడతామని మంత్రి పీకే శేఖర్‌బాబు తెలిపారు. ఆయన గురువారం ఆ మార్కెట్‌లో పర్యటించి, అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, 86 ఎకరాల్లో ఉన్న కోయంబేడు మార్కెట్‌లో మొత్తం పండ్లు, పూలు, కూరగాయలు కలిపి 3941 దుకాణాలున్నాయన్నారు. ఇక్కడ పోగయ్యే చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించే విషయంపై సమీక్ష చేశామన్నారు. వర్షాకాలంలో మార్కెట్‌లో నీరు నిలిచిపోకుండా కాల్వలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారన్నారు. అయితే, ఈ మార్కెట్‌లో ఇప్పటికే నిర్మిం చిన వర్షపునీటి కాలువల్లో పూడికతీత పనులను పూర్తి చేస్తే సరిపోతుందని ఇంజనీర్లు చెప్పారన్నారు. అందువల్ల మరికొన్ని రోజుల్లోనే ఈ కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేస్తామన్నారు. కోయంబేడు హెూల్‌సేల్ మార్కెట్‌లో అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు కేటాయించగా, ఇందులో రూ.13 కోట్లతో చేపట్టిన వివిధ పనులను పూర్తి చేశారన్నారు. ఈ మార్కెట్‌లోని ఒక భాగాన్ని మరో ప్రాంతానికి మార్చే విషయంపై అభిప్రాయ సేకరణ జరుగుతుందని మంత్రి శేఖర్ బాబు తెలిపారు.

# ఎంహెచ్‌ఆర్‌డి స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం




**అమరావతి:** కళాశాలల్లో, యూనివర్సిటీలలో చదివే విద్యార్థులకు ఉన్నత విద్యాశాఖకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ (ఎమ్‌హెచ్‌ఆర్‌డి) అందించనున్న స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఐటి కార్యదర్శి సౌరభ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద ఎమ్‌హెచ్‌ఆర్‌డి నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు డిశంబరు 31 లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రౌడీ సీటర్లపై ఉక్కుపాదం



మంచిగా మారి, పద్ధతిగా ఉంటే ఓకే.. లేదంటే మంచి ట్రీట్‌మెంట్ ఇస్తాం' అని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య రౌడీలకు, నేరస్థులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికల్లో ఇబ్బందులు సృష్టించినా, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా క్షమించేది లేదని హెచ్చరించారు. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా రౌడీషీటర్స్‌ను ఎలా నియంత్రించాలనే విషయమై నగర సీపీ సందీప్ శాండిల్య సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈ మేరకు రోజూ సమస్యాత్మక జోన్లలోని ప్రతి పోలీస్ స్టేషన్‌ను సీపీ ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి వరకూ సీపీ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయడంతో పాటు.. అక్కడి రౌడీషీటర్స్ గురించి ఆరా తీస్తున్నారు. కరడుగట్టిన రౌడీషీటర్స్ ఉన్నట్లు తేలితే వారిని కస్టడీకి తీసుకోవాలని సిబ్బందికి సూచిస్తున్నారు. ఎన్నికల నిర్వహణలో సిబ్బంది ఎలాంటి భయాలు పెట్టుకోవద్దని, ధైర్యం గా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తెస్తే వెంటనే తగిన పరిష్కారం చెప్తానని భరోసా ఇస్తున్నారు. కేవలం ఎన్నికలను సజావుగా జరిపించడమే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని సీపీ ఆదేశించారు.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో- వైఎస్ఆర్టీపీపార్టీ పోటీ చేయదు

**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** వైఎస్ఆర్టీపీ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని ఆమె ప్రకటించారు. ఎన్నికల్లో పోటీకి తాము దూరంగా ఉంటున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులన్నా, కార్యకర్తలన్నా తనకు అపారమైన గౌరవం ఉందని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో తాను సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను కలిసినప్పుడు తనను కుటుంబ సభ్యురాలిగా వారు చూశారని తెలిపారు.

ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకున్నామని తమ పార్టీ తరపున పలువురిని ఎన్నికల బరిలో నిలపాలని తాను అనుకున్నానని షర్మిల చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి, అసెంబ్లీలో అడుగు పెడతాననే పూర్తి నమ్మకం తనకు ఉందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ ఓడిపోయే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అందుకే కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకే ఎన్నికల్లో పోటీ చేయకూడదని తాము నిర్ణయించామని చెప్పారు. కాంగ్రెస్ గెలుపు అవకాశాలను అడ్డుకోకూడదనే ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. తమ నిర్ణయాన్ని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు వైఎస్. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు-2023లో పార్టీ పోటీ చేయదని షర్మిల ప్రకటించారు మరియు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు.

శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షుడు కె. చంద్రశేఖర రావు 'అవినీతి, నియంతృత్వ' పాలనకు స్వస్తి పలికే అవకాశం ఉన్నందున కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చడం తనకు ఇష్టం లేదని శ్రీమతి షర్మిల అన్నారు.కొన్ని నెలల క్రితం శ్రీమతి షర్మిల కాంగ్రెస్‌తో చేతులు కలుపుతారని లేదా విలీనం ద్వారా లేదా కూటమిగా మారుతుందని ఊహాగానాలు వచ్చాయి. అయితే అక్టోబర్ రెండో వారంలో 119 నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌టీపీ పోటీ చేస్తుందని ఆమె ప్రకటించారు. ఆమె తన 4,000 కిలోమీటర్ల 'మరో ప్రజా ప్రస్థానం' పాదయాత్రను అక్టోబర్-2021లో ప్రారంభించారు.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురి మృతి




చిత్తూరు: తిరుపతి... బెంగళూరు జాతీయ రహదారిపై చెర్లోపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముగ్గురు మహిళలు మృతిచెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. డివైడర్‌ను కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మైసూర్‌కు చెందిన కుటుంబం తిరుమల దైవ దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడ్డ వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# క్యాంపస్‌లో క్లోరిన్ గ్యాస్ లీకేజ్



ఉత్తరప్రదేశ్‌లోని మధురలోని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కార్యాలయ క్యాంపస్‌లో శుక్రవారం క్లోరిన్ గ్యాస్ లీకేజీకి సంబంధించిన సంఘటన జరిగింది. కనీసం 10 మంది నర్సింగ్ విద్యార్థులు చికిత్స కోసం ఆసుపత్రిలో ఉన్నారు. సీఎంఓ క్యాంపస్ నుండి చాలా మంది నర్సింగ్ విద్యార్థులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని మరియు వారికి వైద్య సహాయం అందించడం జరుగుతుంది.

అయితే ఎలాంటి నిర్లక్ష్యం లేదని మధుర సీఎంఓ డాక్టర్ అజయ్ కుమార్ వర్మ తెలిపారు. "నిన్న, మేము వింత ఘాటైన వాసనను గ్రహించాము. వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారం ఇచ్చాం. వారు ప్రతిదీ తనిఖీ చేసి పరిస్థితిని నియంత్రించారు. ఈ రోజు, 11 గంటల నుండి మళ్లీ వాసన వచ్చింది. అగ్నిమాపక శాఖ సమస్యను గుర్తించింది," డాక్టర్ వర్మ చెప్పారు.

"కొంతమంది విద్యార్థులు ఆందోళన చెందారు, వారిని హాస్పిటల్ నుండి బయటకు తీసుకువచ్చాము. వారిలో కొంతమంది విద్యార్థులుఆందోళనతో వాంతులు చేసుకున్నారు, కానీ వారందరూ నిలకడగా ఉన్నారు, మేము వారిని ఆసుపత్రికి తీసుకువెళ్ళాము, కానీ వారందరూ స్థిరంగా ఉన్నారు. నిర్లక్ష్యం లేదు, ఇది పాత పంపింగ్ స్టేషన్ మరియు సిలిండర్లు ఖాళీగా ఉన్నాయి... గ్యాస్ తప్పనిసరిగా క్లోరిన్ అయి ఉండాలి" అని మధుర సీఎంఓ డాక్టర్ అజయ్ కుమార్ వర్మ చెప్పాడు.

# మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని ఆదేశించడం కోర్టుకు కష్టం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: దేశంలోని 95 కోట్ల మంది నమోదైన ఓటర్లలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నారు, అయితే పార్లమెంటులో 15 శాతం మంది శాసనసభ్యులు మరియు రాష్ట్ర అసెంబ్లీలలో 10 శాతం మంది మాత్రమే ఉన్నారు.

జనాభా గణన తర్వాత మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తుందని చెబుతున్న ఒక భాగాన్ని కొట్టివేయడం చాలా కష్టమని సుప్రీంకోర్టు శుక్రవారం పేర్కొంది.

128వ రాజ్యాంగ (సవరణ) బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసు జారీ చేసేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం నిరాకరించింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు ముందు లోక్‌సభ మరియు రాష్ట్రాల అసెంబ్లీలలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేయాలి.ఈ అంశంపై సుప్రీంకోర్టులో పిటీషన్ పెండింగ్‌లో ఉందని, ఠాకూర్ పిటిషన్‌ను నవంబర్ 22న విచారిస్తామని ధర్మాసనం తెలిపింది.

ఠాకూర్ తరపున కోర్టుకు హాజరైన సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ వాదనను అంగీకరించేందుకు నిరాకరించిన ధర్మాసనం 'ఇది చాలా మంచి చర్య' అని పేర్కొంది.

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు మంజూరు చేయడానికి, సమాచార సేకరణకు జనాభా గణన అవసరమని అర్థం చేసుకోవచ్చని న్యాయవాది అన్నారు, అయితే మహిళా రిజర్వేషన్ విషయంలో జనాభా గణన ప్రశ్న ఎక్కడ ఉత్పన్నమవుతుందని ఆశ్చర్యపోయారు.

జనాభా లెక్కల తర్వాత మహిళల రిజర్వేషన్ల అమలు చేస్తామని చట్టంలోని భాగం ఏకపక్షంగా ఉందని, దానిని కొట్టివేయాలని సింగ్ అన్నారు.

"అలా చేయడం కోర్టుకు చాలా కష్టం" అని బెంచ్ పేర్కొంది.

"మీ వాదన మాకు అర్థమైంది. (మహిళల రిజర్వేషన్ల కోసం) జనాభా గణన అవసరం లేదని మీరు అంటున్నారు. అయితే మొత్తం చాలా సమస్యలు ఉన్నాయి. ముందుగా సీట్లు రిజర్వ్ చేయబడాలి మరియు ఇతర విషయాలు ఉంటాయి" అని అది పేర్కొంది. న్యాయవాది వికాస్‌సింగ్ నోటీసు జారీ చేయాలని మరియు అభ్యర్థనను ఇతర విషయాలతో జాబితా చేయాలని కోరారు.

పిటిషన్‌ను కొట్టివేయడం లేదని, నోటీసు కూడా జారీ చేయడం లేదని, పెండింగ్‌లో ఉన్న అంశాలతో ట్యాగ్ చేయడం మాత్రమేనని కోర్టు పేర్కొంది.

సెప్టెంబర్ 21న, లోక్‌సభ మరియు రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లను రిజర్వ్ చేసే వాటర్‌షెడ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం లభించింది, రాజ్యసభ ఏకగ్రీవంగా దానికి అనుకూలంగా ఓటు వేసింది.

లోక్‌సభలో కాకుండా, సభలో ఉన్న 456 మంది ఎంపీలలో ఇద్దరు నారీ శక్తి వందన్ అధినియమ్‌కు వ్యతిరేకంగా ఓటు వేసినప్పటికీ, రాజ్యసభలో ఉన్న 214 మంది శాసనసభ్యులు దానికి అనుకూలంగా ఓటు వేశారు.

128వ రాజ్యాంగ (సవరణ) బిల్లుకు ఇప్పుడు మెజారిటీ రాష్ట్ర అసెంబ్లీల ఆమోదం అవసరం.

జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్విభజన చేసేందుకు డీలిమిటేషన్ కసరత్తు తర్వాత ఇది అమలులోకి వస్తుంది, వచ్చే ఏడాది ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)లకు 33 శాతం కోటాలో రిజర్వేషన్లు కల్పించడంతోపాటు పలు సవరణలు తిరస్కరించడంతో బిల్లు ఆమోదం పొందింది.

లోక్‌సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్లు SC-ST వర్గాలకు వర్తింపజేస్తూ అడ్డంగా మరియు నిలువుగా ఉంటాయి.

## మహిళా కానిస్టేబుల్‌పై పెట్రోలు జల్లిన జేడీయూ నాయకుడు

జేడీయూ నాయకుడు పెట్రోల్ విసిరాడు, సహర్సాలో పోలీసులపై మద్దతుదారులు దాడి చేయడంతో మహిళా కానిస్టేబుల్‌కు నిప్పంటించమని బెదిరించాడు.

పాట్నా: బీహార్‌లోని సహర్సా జిల్లాలో జరిగిన షాకింగ్ సంఘటనలో, అతని మద్దతుదారులు పోలీసులపై దాడి చేసినప్పటికీ, ఒక మహిళా కానిస్టేబుల్‌ను పెట్రోలు పోసి నిప్పంటించుకుంటానని జెడియు నాయకుడు బెదిరించాడు. దిగ్భ్రాంతికరమైన సంఘటన యొక్క వీడియోను ఎక్స్ (గతంలో ట్విట్టర్) లో అనేక మంది పాత్రికేయులు పంచుకున్నారు, జేడీయూ నాయకుడి ఆకస్మిక ప్రవర్తనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ ఘటన బుధవారం (నవంబర్ 1) చోటుచేసుకుంది. జేడీయూ నేత నేలపై పెట్రోలు పోసి పోలీసు సిబ్బందిని బెదిరించడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది.

జేడీయూ నేత ఒవైస్ కుర్ని అలియాస్ "చున్నా"గా గుర్తించారు. మాజీ కౌన్సిలర్ కూడా.

అంతకుముందు రోజు పోలీసుల వాహనాల తనిఖీలో తలెత్తిన ఘర్షణ కారణంగా ఈ సంఘటన జరిగింది. తీవ్ర వాగ్వాదం జరిగింది మరియు జేడీయూ నాయకుడి ప్రాంతానికి చెందిన కొంతమంది స్థానికులు పోలీసులపై దాడి చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. అయితే, పోలీసులను చూసి జనం హింసాత్మకంగా మారడంతో జేడీయూ నాయకుడు మరియు అతని వ్యక్తులు పెట్రోల్ పంప్ స్టేషన్ వద్ద పోలీసులపై దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది, ఇందులో జేడీయూ నాయకుడు మరియు అతని మద్దతుదారులు పోలీసులపై బహిరంగంగా దాడి చేయడం మరియు బెదిరించడం చూపిస్తుంది. ఈ కేసులో విచారణ జరుగుతోంది.

## చర్నీ రోడ్‌లోని సావిత్రి దేవి ఫూలే హాస్టల్



ముంబై హాస్టల్ రేప్-మర్డర్: భద్రతను పటిష్టం చేసేందుకు 27 హాస్టళ్లలో సీసీటీవీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టళ్లపై తగిన నిఘా లేకపోవడంతో వాటి భద్రతకు రూ.3.85 కోట్లు కేటాయించారు

.ముంబై: దక్షిణ ముంబైలోని ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థిని అత్యాచారం మరియు హత్యకు గురైన ఐదు నెలల తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా 27 హాస్టళ్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్రం ఆమోదించింది.

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ హాస్టళ్లపై తగిన నిఘా లేకపోవడంతో రూ.3.85 కోట్లు కేటాయించారు. హాస్టల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు కార్మిక శాఖ ద్వారా సిబ్బందిని నియమించుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

## తిరిగేదే ఒకటి.. అదీ మొండికేసింది



అచ్యుతాపురం,: ఆర్టీసీ డొక్కు బస్సులను నడుపుతూ ప్రయాణికులకు అవస్థలు మిగులుస్తోంది. అనకాపల్లి నుంచి మెలిపాకకు బుధవారం ప్రయాణికులతో బయలుదేరిన బస్సు కొండకర్ల వద్ద ఆగిపోయింది. ఈ మార్గంలో తిరిగేది ఈ ఒక్క బస్సే. టికెట్ డబ్బులు తిరిగి ఇవ్వాలని, లేదంటే ప్రత్యామ్నాయ బస్సు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరినా పట్టించుకోలేదు. బస్సు కోసం ఎదురుచూసిన మెలిపాక, చూచుకొండ, ఎం.జగన్నాథపురం, ఉప్పవరం, మళ్లవరం గ్రామాల విద్యార్థులు ఆటోల్లో వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతోపాటు మెలిపాక ఊరిపేరును మేలుపాకగా రాసి బస్సును తిప్పుతున్నారని, కొత్తవారు గందరగోళానికి గురవుతున్నారని ప్రయాణికులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## విద్య సాఫల్య గణన పరిశీలన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థ బలాలు, బలహీనతలుఅంచనా, లోపాలు గుర్తించడం, అభ్యాసనా లక్ష్యాలను చేరుకోవడం కోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహిస్తున్న విద్యా సాఫల్య గణన నిర్వహణా పరిశీలనలో బాగంగా శుక్రవారం చోడవరం జిల్లా పరిషత్ భాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 3, 6, 9 తరగతులను చోడవరం మండలం విద్యాశాఖాధికారులు జయలక్ష్మి , సింహాచలం సి. ఆర్. పి. కె. వి. యమ్. నాయుడు పరిశీలించి పలు సూచనలు చేశారు.

## నకిలీ నోట్ల చెలామణి ముఠా అరెస్టు



భీమారం: నకిలీ నోట్లను చెలామణి చేసే ముఠాను వరంగల్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్, కేయూ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. వారి నుంచి రూ. 85 వేల నగదు, రూ.4 లక్షల నకిలీ నోట్లు, రెండు కార్లు, 5 చరవాణులు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, కేయూ సీఐ అబ్బయ్య కథనం ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురానికి చెందిన పోరిక రాజ్‌కుమార్, బూర శ్రీకాంత్, రాజేశ్, మంతెన కావ్య ముఠాగా ఏర్పాడి నకిలీ నోట్లను చెలామణి చేస్తున్నారు. గతంలో రాజ్‌కుమార్ జైలుకు వెళ్లిన సమయంలో మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన పఠాన్ అలియాస్ హుస్సేన్‌తో పరిచయం ఏర్పడింది. నకిలీ నోట్లు కావాలంటే తయారు చేసి ఇస్తామన్నాడు. అసలు నోట్లు ఎంత ఇస్తే అంతకు రెండింతలు నకిలీ కరెన్సీని ఇస్తానమన్నాడు. వారిద్దరూ కలిసి దందాకు తెరలేపారు. ఈ విషయం నాందేడ్‌కు చెందిన ఓంకార్ విశ్వనాథరావు, బూరే, విష్ణుకవాల్‌లకు హుస్సేన్ చెప్పాడు. రెండు రోజుల క్రితం వారు కారులో రూ.2 లక్షల నగదుతో హనుమకొండకు వచ్చారు. ఇక్కడి చౌరస్తాలో ఓ లాడ్జిలో రాజ్‌కుమార్‌ను కలిశారు. రూ.2లక్షలు తీసుకొని.. లక్ష అన్‌లైన్‌లో హుస్సేన్‌కు పంపాడు. ఆ తర్వాత హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ వద్దకు వచ్చారు. శ్రీకాంత్, కావ్య.. నల్లటి కాగితాలు(స్పెసిమెన్)ను రూ.500 నోటు మాదిరిగా కట్ చేసి రూ.4 లక్షలుగా వారికి ఇస్తారు. ఇంటికి వెళ్లిన తర్వాత హైపో ద్రవణంలో నల్లని కాగితాలను కడిగితే రూ. 500 నోట్లు కన్పిస్తాయని చెప్పారు. నాందేడ్‌కు చెందిన వారు నల్లని కాగితాలు, హైపో ద్రావణం సీసాలు తీసుకున్నారు. హనుమకొండ దాటించే వరకు తమతో పాటు మరో కారులో రమ్మని రాజ్‌కుమార్‌ను కోరారు. రెండు వాహనాల్లో బయలుదేరారు. చింతగట్టులోని ఓఆర్ఆర్ వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం చెప్పారు. రాజ్‌కుమార్‌తో పాటు ఓంకార్ విశ్వనాథరావు, బూరే, విష్ణుకవాల్‌తో పాటు డ్రైవర్ సంబాజీని అరెస్టు చేశారు.

కార్లను వెంబడించి..: చింతగట్టు ఓఆర్ఆర్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రెండు కార్లను ఆపేందుకు ప్రయత్నించినా.. ఆపలేదు.. అనుమానం వచ్చిన పోలీసులు వాటిని వెంబడించి పట్టుకున్నారు. ఎందుకు ఆపలేదని ప్రశ్నించగా..పొంతన లేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చిన పోలీసులు తనిఖీ చేయగా అసలు విషయం బయట పడింది. బూర శ్రీకాంత్, మంతే కావ్య కోసం గాలిస్తున్నట్లు సీఐ అబ్బయ్య తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన హనుమకొండ ఏసీపీ కిరణ్‌కుమార్, కేయూ సీఐ అబ్బయ్య, టాస్క్‌ఫోర్స్ సీఐ రాంబాబు, ఎస్సైలు సురేశ్, అనిల్, శరత్, సిబ్బంది అశోక్, సాంబరాజు, సత్యనారాయణ, పాషాలను సీపీ అంబర్‌కిషోర్‌ఝా అభినందించారు.

## 'భీమిలి'లో వైకాపా విందు రాజకీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో ఎన్నికలకు రోజులు దగ్గర పడుతున్న నేపథ్యంలో విశాఖలోని భీమిలి నియోజకవర్గ పరిధిలో వైకాపా విందు రాజకీయాలకు తెరలేపింది. మధురవాడ సమీప పీఎంపాలెం కంబాలకొండ అభయారణ్యంలోపల ఓ ప్రయివేటు అతిథి గృహం దీనికి వేదికగా మారింది. జీవీఎంసీ 5, 6, 7, 8 వార్డుల పరిధిలోని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు గురువారం రాత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇచ్చిన విందులో పాల్గొని ఖుషీ చేశారు. ఇటీవల నియోజక వర్గంలో చేపట్టిన సామాజిక బస్సు యాత్రలో పాల్గొన్న కొందరిని ఈ విందుకు ఆహ్వానించారు. ఒక్కో వార్డు నుంచి సుమారు 100 మంది చొప్పున ఇందులో పాల్గొని సందడి చేశారు. చీకటి పడిన తర్వాత పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు అభయారణ్యం లోకి వస్తుంటే శంభువాని పాలెంలోని గిరిజనులు ఆందోళనకు లోనయ్యారు. అనధికారికంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి పోలీసులు పహారా ఉన్నారంటే వారిపై ఒత్తిడి ఏ విధంగా ఉందో తెలుస్తోంది. నియోజక వర్గంలోని ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వేరొక పార్టీలోకి మారే యోచనలో ఉండడంతో ముందుగా ఇలాంటి వాటికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సమావేశంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడారు.

కంబాలకొండ అభయారణ్యంలోకి ఇతరులెవరూ రాకూడదనే నిషేధాజ్ఞలున్నాయి. అయినప్పటికీ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ విందు అర్ధరాత్రి దాటే వరకూ కొనసాగడం గమనార్హం.

## అనకాపల్లి లాఫింగ్ క్లబ్ వినూత్న ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి హాస్య ప్రియులందరికి లాఫింగ్ క్లబ్ విన్నూత్న రీతిలో ఆహ్వానం పలికింది. ప్రతినెల మొదటి ఆదివారం లాఫింగ్ క్లబ్ అనకాపల్లి పట్టణంలో ప్రజలకు హాస్యవల్లరి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదరాభిమానాలు పొందుతోంది. అదేవిధంగా ఈ నెల నవంబర్ 5వ తేదీ కార్యక్రమం ఆదివారం సాయంత్రం 6:30 నిమిషాలకు స్థానిక గవరపాలెం దిబ్బవీధి కొబ్బరితోట శ్రీ సీతారామ దేవస్థాన దొడ్డి నూకయ్య ఓపెన్ థియేటర్ లో నిర్వహిస్తున్నట్లు లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు దాడి వాసు కార్యదర్శి బొడ్డేడ మురళి తెలిపారు. కార్యక్రమ ప్రచారం వినూత్నంగా పార్కులలో వాకింగ్ చేసే వాకర్స్, రైతు సంఘం అయ్యప్ప స్వామి బృందం, వివిధ కాలేజీలు,గ్రంథాలయాలు,జిమ్స్ వివిధ ప్రాంతాలకు వెళ్లి స్వయంగా ఆహ్వానం పలికారు. నవ్వు వలన కలిగే లాభాల గురించి వివరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రోత్సాకులు ఎస్ డి గ్రూప్ కన్స్ట్రక్షన్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఊహలు గుసగుసలాడే సీరియల్ జబర్దస్త్ బాలనటి 8 ఏళ్ల చిన్నారి శ్రీ సోహాని నాద్ చే నాన్ స్టాప్ 15 నిమిషాలు దుర్యోధనుడు ఏకపాత్రాభినయం, జాస్మిన్ ఆర్ట్స్ కల్చరల్ ఈవెంట్స్ విశాఖపట్నం వారిచే వాయిదాల పెళ్లి అను నాటిక ప్రదర్శించబడతాయని తెలిపారు. దివ్య అలంకార్ ఈవెంట్స్ ఆళ్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వేదిక అలంకరణ..ఈ కార్యక్రమానికి హాస్య ప్రియులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి మా కార్యక్రమాన్ని దిగ్విజయం చెయ్యాలని వాసు,మురళి కోరారు. ఈ కార్యక్రమంలో లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకులు వినకోట బుచ్చిరాజు పోలమర శెట్టి చందు, పెంటకోట రమేష్, బుద్ధ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఫార్మా మందుల పరిశ్రమల వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు : చిన్నారావు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ జవహర్లాల్ నెహ్రూఫార్మాసిటీ మందుల ఉత్పత్తి పరిశ్రమల అన్నిటిని జన సంచారం లేని ప్రాంతానికి తరలించాలి లేదా చుట్టూ ఆరు కిలోమీటర్లు పరిధిలోగల నివాస ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఫార్మా మందుల పరిశ్రమల వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని వైకాపా మండల మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నం జిల్లా ప్రస్తుత అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం పరిధిలో 2005 సంవత్సరంలో నెలకొల్పిన జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ మందుల ఉత్పత్తి పరిశ్రమలు తీవ్ర జల, వాయువు, ఘన వ్యర్థ కాలుష్యం వెదజల్లుతున్నాయి.

ఈ కాలుష్యం కారణంగా పరిశ్రమలు చుట్టూ 6 కిలోమీటర్ల వ్యాసార్థం పైగా 20 గ్రామాల నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తర తరాలుగా ఇక్కడ వ్యవసాయ భూములను నమ్ముకొని గ్రామాల్లో స్థిర నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్న రైతులు ప్రజలు ఈ కాలుష్యం వలన తీవ్ర నష్టం కలుగుతుంది. ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన జలవనరులు అన్ని తీవ్ర కాలుష్యంతో నిండిపోయినవి. నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలు, వ్యవసాయ భూములు, జల వనరులకు నష్టం కలిగిస్తున్న ఈ ఫార్మా మందుల ఉత్పత్తి పరిశ్రమల నిర్మాణానికి మంజూరైన అనుమతులను అన్నిటిని పునర్ సమీక్ష చేసి జనావాసాలకు దూరంగా తరలించాలి. 6 కిలోమీటర్ల పరిధిలో గల గ్రామాలన్నిటిలో గాలి నాణ్యతను కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయించి, రోజువారీగా నివేదికలు పరిశీలించాలి. పరిశ్రమలను తరలించే వరకు కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి కుటుంబానికి జీవనోపాధికి రూపాయలు 10,000/- చొప్పున చెల్లించాలి. రైతులకు, పంట పొలాలకు జరిగిన నష్టాలన్నీ భర్తీ చేయాలి. ఏకపక్షంగా రైతుల భూములను గ్రీన్ బెల్ట్ మరియు బఫర్ జోన్ గా ప్రకటించిన భూముల్లో ఆంక్షలును తొలగించి - రైతులకు న్యాయం చేయాలి. కాలుష్య ప్రభావిత గ్రామాల్లో నిపుణులైన వైద్య బృందాలతో వైద్య పరీక్షలు నిర్వహించాలని చిన్నారావు కోరారు.

## హోటల్ యజమాని సేకరించిన 5 పైసల నాణేలు

### గాజువాక ప్రధాన రహదారిపై బారులు తీరిన జనం







**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాకలో ఓ హోటల్ యజమాని గురువారం '5 పైసలకే ధమ్ బిర్యానీ ప్యాకెట్' పేరుతో ఆఫర్ పెట్టడంతో భోజన ప్రియులు బారులు తీరారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు మాత్రమే అవకాశం ఉండడంతో చాలా మంది తమ వద్ద ఉన్న నాణేలు ఇచ్చి.. బిర్యానీ తీసుకెళ్లారు. పాతకాలం నాటి "పైసా, 2 పైసలు, 5 పైసలు, 10 పైసలు, 20 పైసలు, పావలా" నాణేలను నేటి తరానికి పరిచయం చేసేందుకే వినూత్న ఆఫర్ పెట్టినట్లు యాజమాన్యం ప్రకటించింది.

## ఏపి కు మళ్ళీ జగనన్న ఎందుకు కావాలి : వైసీపీ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం లో 04-11-2023 మధ్యాహ్నం 3గంటలకు నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపం నందు, ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనన్న ఎందుకు కావాలి అనే ప్రోగ్రాం కార్యాచరణ చేయుటకు నక్కపల్లి మండల వైస్సార్సీపీ కార్యకర్తల విస్తృత స్థాయిసమా వేశం జరు పబడును,ఈ సమా వేశామునుకు ముఖ్య అధితులు గా మన శాసన సభ్యులు శ్రీ గొల్ల బాబురావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ బొడ్డేడ ప్రసాద్ మన నియోజకవర్గం పరిశీలకులు శ్రీ తిప్పల గురుమూర్తి రెడ్డి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ కాసులమ్మ,వైస్ ఎంపీపీ లు వీసం నారాయణ రావు వెలగ ఈశ్వరరావు పి ఏ సి ఎస్ చైర్మన్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ కన్వీనర్ లు, గ్రామ గృహ సారదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు అందరూ వచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను అని నక్కపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం పత్రిక విలేకరుల ద్వారా తెలిపారు.

## కంటి రోగులకు ఉచితంగా కళ్ల జోళ్లు పంపిణీ చేసిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఫార్మసిస్టు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బి.ఆర్.టి. కాలనీలో గత సెప్టెంబరు 25న ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా జరిగిన మెగా వైద్య శిబిరంలో కంటి చూపు మందగించిన వారికి అవసరమైన కళ్లజోళ్లను తన సొంత నిధులతో ఉచితంగా అందజేస్తానని అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రకటించారు. ఈ మేరకు వైద్య శిబిరంలో గుర్తించిన వారిని ఆహ్వానించి గురువారం సాయంత్రం బీఆర్టీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో రత్నాకర్ కంటి రోగులకు కళ్లజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రత్నాకర్ మాట్లాడుతూ కళ్లు సరిగా కనిపించక తమ పనులు తాము సక్రమంగా చేసుకోలేనివారికి కళ్లజోడు ఇస్తే వారు తమ పనులు తాము చేసుకుంటారన్నారు. గత ఏడాది ఇచ్చినట్లుగానే ఆనవాయితీగా ఈ ఏడాది కూడ తన సొంత నిధులతో ఉచితంగా కళ్లజోళ్లు అందిస్తున్నామని చెప్పారు. కంటిలో శుక్లాలు ఏర్పడితే చూపు మెరుగయ్యేందుకు కేటరాక్ట్ ఆపరేషన్లు చేయాల్సివుందన్నారు. వారికి ఎన్టీఆర్, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రుల్లో ఉచితంగా ఆపరేషన్లు చేసి తిరిగి బస్సులో మీ వూరికి ఉచితంగా తీసుకువస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద నమోదు చేసుకున్న వారికి కూడ ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. ఈ ప్రాంతంతో తమకు చాలా అనుబంధం ఉందని. బీఆర్టీ కాలనీ అంటే బసవ రామ తారక కాలనీ అని చెప్పారు. నాన్నగారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనకాపల్లి పట్టణంలోను, గవరపాలెంలోను ఇళ్లులేని చాలా మంది తమకు ఇళ్లు కావాలని కోరినప్పుడు వారందరికి బీఆర్టీ కాలనీ గాని, రామభద్రపురం, రామాపురం, ఆర్.వి.నగర్, రావుగోపాలరావు, దర్జీనగర్ తదితర కాలనీలను ఏర్పాటుచేసి అందరికి పట్టాలివ్వడం జరిగిందన్నారు. అయితే పట్టణంలో గల చాలామంది శారదా నది అవతల దూరంగా కాలనీలకు తాము వెళ్లలేమని దగ్గరలో తమకు ఇళ్లు ఏర్పాటుచేయాలని కోరారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసినికాడ ఎంపీటీసీ సభ్యులు మొల్లేటి హైమ, శివాజీ, రత్నాల ప్రకాశరావు, పీలా సంతోష్, భీశెట్టి తాతారావు, పి.ప్రదీప్, పొలిశెట్టి ఈశ్వరరావు, మారిశెట్టి రాము, బుద్ధ సత్యనారాయణ, మారిశెట్టి సంతోష్, బండి, రాధిక, కీర్తి లక్ష్మి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



సెల్ : 8522825622 మాకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

బ్రిటీష్ వారు భారతదేశంలోనే కాదు వారి ఆధీనంలో ఉన్న అన్ని దేశాలలో కాంగ్రెస్ పార్టీలను స్థాపింపచేశారు. ఈరోజు అనేక దేశాలలో ఆ దేశాల పేరుతో కాంగ్రెస్ పార్టీలు రాజకీయ పక్షాలుగా కొనసాగుతున్నాయి.

అసలు కాంగ్రెస్ అనే పదం రాజకీయ పార్టీలకే కాదు అనేక సందర్భాలలోను, సమావేశాలకు కూడా అంతర్జాతీయంగా ఉపయోగిస్తున్నారు. అసలు కాంగ్రెస్ అనే పదానికి ఉన్న అర్థాలు ఏమిటో ఒక్కసారి చూద్దాం. కాంగ్రెస్ అంటే సమావేశం, సమాజ్, గ్రూపు, జమిందారీ, అంతర్జాతీయ అసెంబ్లీ, కమిటీ, సమూహం, ప్రతినిధుల సభ, యునైటెడ్ స్టేట్స్ యొక్క శాసనసభ.

భారతదేశంలో బ్రిటీష్ వారితో ప్రారంభించబడి, బ్రిటీష్ అనుకూల పార్టీగా వ్యవహరించిన భారతజాతీయ కాంగ్రెస్ కొందరు దేశభక్తుల చేరికతో ఆ పార్టీ స్వాతంత్రోద్యమంలో ముఖ్య భూమిక పోషించింది. స్వాతంత్ర్యం కోసం, అధికారం కోసం ఎక్కువ కాలం బ్రిటీష్ ప్రభుత్వ అనుకూల వైఖరినే అవలంబించింది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలు జాతీయ భావాలతో కాకుండా విదేశీ భావాలతోనే కొనసాగింది, కొనసాగుతూనే వుంది.

కాంగ్రెస్ పార్టీలో గాంధీయుగం ప్రారంభమైన నాటినుండి నేటి వరకు గాంధీ, నెహ్రూల ప్రభావమే పని చేస్తోంది. వారు ఏ జాతీయులైనా మెజార్టీలైన హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూనే వస్తున్నారు.

అందుకే స్వాతంత్ర్యానికి పూర్వమే దేశవ్యాప్తంగా ప్రజల గుండెలలో నిలచిపోయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఒక ముక్కగా విడిపోయి దాని నుండి అనేక క్రొత్త ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఈ ప్రాంతీయ పార్టీలన్నీ ఆ రాష్ట్రంలోని ఒక ముఖ్య నాయకుడు స్వంత అజెండాతో ఏర్పడినవే. ఉదాహరణకు వైఎస్ఆర్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మొదలైనవి.

వాస్తవానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని కోరారు. కానీ! స్వాతంత్ర్యానికి పూర్వమే అధికారం రుచి మరిగిన కాంగ్రెస్ నాయకులకు మహాత్ముని ఆ సూచన రుచించలేదు.

ఓ విదేశీయుడుతో ప్రారంభమై, ఓ విదేశీయురాలితో నడపబడుతున్న కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఇదీ టూకీగా!

**కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలు :-**

ఏదైనా ఒక పార్టీ ప్రారంభించేటప్పుడు ఆ పార్టీ కొన్ని నిర్ధిష్ఠ లక్ష్యాలను ఏర్పరచుకుంటుంది. కానీ 136 సం.ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనేక మార్పులకు లోనౌతూ వచ్చింది. ఆ మార్పులు జరుగుతున్నప్పుడల్లా పార్టీ లక్ష్యాలు కూడా మారుతూ వచ్చాయి.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రారంభంలో పార్టీ లక్ష్యం ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వంతో అనుబంధం కలిగిఉంటూ ప్రభుత్వానికి విధేయత ప్రకటిస్తూ భారతీయుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తూ బ్రిటీష్ ప్రభువులు ఇచ్చే ఆదేశాలు భారతీయులు ఒప్పుకునేటట్లుగా భారతీయులను ఒప్పించటం. ఇందుకు ఇంగ్లాండ్‌లో చదువుకున్న భారతీయులను ఉపయోగించుకోవటం. ఇదీ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. అంతే తప్ప కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సముపార్జన కోసం ఏర్పడిన పార్టీ కానేకాదు అలాగే భారతజాతి అభ్యుదయాన్ని సాధించడాన్ని లక్ష్యంగా చేసుకొని, ఏర్పడిన పార్టీ అంతకన్నా కాదు.

స్వాతంత్ర్య కాంక్ష భారతీయులలో పెరగటం మొదలుపెట్టిన తరువాత అనేకమంది దేశభక్తులు సరైన వేదిక కోసం చూస్తున్న సమయంలో అందరి దృష్టినీ ఆకర్షించిన పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్. అనేకమంది యువకులు, విద్యావంతులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా పార్టీలో చేరిన వారందరి లక్ష్యం భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించటం.

కానీ! ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ మౌలిక లక్ష్యం బ్రిటీష్ ప్రభుత్వానికి విధేయులుగా ఉంటూ, తమ కోరికలను తెలియచేస్తూ, వారిచ్చే పదవులను అనుభవించడం.

కాబట్టి! కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు బ్రిటీష్ వారిని వ్యతిరేకించడం కాదు, వారిని ప్రసన్నం చేసుకోవడం. పరిపాలనా విషయాలలో తమకు ఇచ్చిన అవకాశాలను అనుభవించటం. ఈ విధంగా స్వాతంత్ర్యానికి ముందే మన దేశంలో బ్రిటీష్ వారు ప్రవేశ పెట్టిన చట్టసభలలో వాటికి జరిగిన ఎన్నికల్లో పోటీచేయటం ద్వారా బ్రిటీష్ వారి క్రింద మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసి అధికారాన్ని అనుభవించారు.

దీనికి అనుకూలంగా వ్యవహరించేవారంతా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో మితవాద నాయకులుగా ఇమిడిపోయి పార్టీకి నిజమైన వారసులు అయినారు.

కానీ! ఈ ధోరణిని వ్యతిరేకించి మనం సంపూర్ణ స్వరాజ్య సాధనకోసం పనిచేయాలి. కానీ, బ్రిటీష్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించకూడదని గొంతెత్తిన నాయకులందరినీ అతివాదులని ముద్రవేసి వారిని పార్టీలో ప్రక్కన పెట్టి వారిని కాంగ్రెస్ పార్టీ నుండి వెళ్ళిపోయేటట్లు చేశారు.

ఇలా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో బానిసలుగా ఉంటే దేశానికి స్వాతంత్ర్యం ఎప్పటికీ రాదని గ్రహించిన దేశభక్తులు అనేకమంది వివిధ పంథాలలో దేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ మార్గాలను, ఇతర సంస్థలను, పార్టీలను స్థాపించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు.

అందులో ముఖ్యంగా చెప్పుకోవలసినవి నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్‌హింద్ ఫౌజ్, డాక్టర్ కేశవ్ బలిరామ్ హడ్గేవార్ స్థాపించిన ఆర్.ఎస్.ఎస్. హిందుస్థాన్ గణతంత్ర సంఘం, హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘం. 1920 వ సం..లో చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్, నేతాజీ సుభాస్‌చంద్రబోస్ ప్రారంభించిన ఆలిండియా ఫార్వడ్ బ్లాక్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్థాపించిన 1) ఆలిండియా డిప్రెస్సడ్ క్లాస్ కాంగ్రెస్ (డి.సి.ఎఫ్.), దీని నుండి "ఇండిపెండెంట్ లేబర్ పార్టీ", 2) ఆలిండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ (ఎస్.సి.ఎఫ్.) దీని నుండి "రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా" ఏర్పడ్డాయి. **(మిగతా రేపటి సంచికలో)**

# గవర్నర్‌కు నల్లజెండాలతో స్వాగతం



చెన్నై, రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవికి మదురైలో నల్లజెండాలతో స్వాగతం పలుకుతూ సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా జరిగింది. ఆ సందర్భంగా ఆందోళనలో పాల్గొన్న పార్టీ నేతలు, ప్రముఖులు సహా 150 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన కారణంగా మదురైలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మదురై కామరాజ్ విశ్వవిద్యాలయ స్నాతకోత్స వంలో సీపీఎం సీనియర్ నేత శంకర య్యకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయాలని ఆ విశ్వవిద్యాలయం సిండి కేట్ రెండు సార్లు చేసిన ప్రతిపాదనను ఛాన్సలర్‌గా ఉన్న గవర్నర్ రవి నిరాకరిం చారు. గవర్నర్ నిర్ణయాన్ని ఖండిస్తూ ఆ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన గవర్నర్‌కు నల్లజెండాలతో స్వాగతం పలకాలని సీపీఎం జిల్లా, నగరశాఖలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ రవి గురువారం ఉదయం విమానంలో మదురై చేరుకుని, అక్కడి నుంచి కారులో కామరాజర్ విశ్వవిద్యాలయానికి బయలుదేరారు. గవర్నర్ కాన్వాయ్ నాగమలైపుదుకోట సమీపం నాలుగు రోడ్ల కూడలి కీళ్‌కుయిల్‌కుడికి చేరుకోగానే సీపీఎం నాయకులు నలుపు రంగు బెలూన్లను ఎగురవేశారు.

ఆ తర్వాత సుమారు 150 మంది కార్యకర్తలు నల్లజెండాలు పట్టుకుని గవర్నర్ కాన్వాయ్ అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆ ప్రాంతంలో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నా రు. ఆ సందర్భంగా పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లులకు వెంటనే ఆమోదం తెలుపాలని, శంకరయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసేందుకు అంగీకరించాలని, కేంద్ర ప్రభుత్వం గవర్నర్‌ను రీకాల్ చేయాలని సీపీఎం నాయకులు, ప్రముఖులు నినాదాలు చేశారు. ఆందోళనలో పాల్గొన్న మహిళలు సహా 150 మందిని పోలీసులు అరెస్టు చేసి మూడు బస్సుల్లో తరలించారు. సీపీఎం ఆందోళన కారణంగా మదురై నగరంలో, కామ రాజర్ విశ్వవిద్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ విశ్వవిద్యా లయం స్నాతకోత్సవం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి పొన్ముడి లేకుండానే కొనసాగింది. శంకరయ్యకు డాక్టరేట్ ఇచ్చేందుకు గవర్నర్ ఆమోదం తెలుపనందుకు నిరసనగా స్నాతకోత్స వాన్ని బహిష్కరించనున్నట్లు పొన్ముడి ప్రకటించిన విషయం తెలిసిందే.

# పాము విషంతో రేవ్‌పార్టీ బిగ్‌బాస్ ఓటీటీ విజేతపై కేసు..!



నోయిడాలోని సెక్టార్ 49లో జరుగుతున్న ఓ రేవ్‌పార్టీపై పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. బిగ్‌బాస్ ఓటీటీ(హిందీ) సీజన్-2 విజేత, ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఎల్విష్ యాదవ్ పేరును కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. కొన్ని పాములను స్వాధీనం చేసుకోగా వాటిల్లో ఐదు త్రాచులు, ఒక కొండ చిలువ, రెండుతలల పాము, ర్యాట్ స్నేక్ ఉన్నాయి. వీటితోపాటు పార్టీలో 20 ఎంఎల్ పాము విషాన్ని కూడా గుర్తించి సీజ్ చేశారు.

ఎల్విష్ ఒక పామును చేత్తో పట్టుకొని ఆడుతున్న వీడియో బయటకు రావడంతో అతడిపై కేసు పెట్టినట్లు పోలీసులు చెప్పారు. ఈ దాడి సందర్భంగా అరెస్టు చేసిన వారిని ప్రశ్నించగా ఎల్విష్ పేరు బయటకు వచ్చింది. ఎల్విష్ నిర్వహించే పార్టీలకు తరచూ పాములను సరఫరా చేస్తుంటామని వారు వెల్లడించారు. ఇందుకోసం భారీ మొత్తంలో డబ్బు తీసుకుంటామని అంగీకరించారు. ఈ దాడుల్లో మాదకద్రవ్యాల నిరోధక శాఖ, అటవీ శాఖ, నోయిడా పోలీసులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేసిన విషయం బయటకు రాగానే ఎల్విష్ పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మరోవైపు ఈ కేసుపై దిల్లీ మహిళా కమిషన్ ఛైర్మన్ స్వాతీ మాలీవాల్ స్పందించారు. ఎల్విష్‌తో కలిసి హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దిగిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. "ఎల్విష్‌పై ఎఫ్ఐఆర్ నమోదైందని ఇప్పుడే తెలిసింది. అతడు రేవ్‌పార్టీలు నిర్వహిస్తుంటాడని, పాము విషం మత్తు వాటిల్లో వాడతారని పోలీసులు ఆరోపించారు. ఇలాంటి వ్యక్తిని సీఎం వేదికపై ప్రమోట్ చేశారు. మరోవైపు ఆయన ప్రభుత్వం సాక్షిమాలిక్, బజరంగ్ పునియా వంటి ప్రతిభావంతులను కర్రలతో కొడుతుంది. ఇక ఇతడు (ఎల్విష్) వీడియోల్లో మహిళలను దూషిస్తుంటాడు" అని ఆరోపణలు చేశారు.

# హ్యాక్ గుట్టు విప్పాల్సిందే..?



న్యూఢిల్లీ ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు యాపిల్ అలర్ట్ మేసేజ్‌ల వెనుక ఎవరున్నారో తేల్చడానికి సత్వరమే 'అత్యవసర సమావేశం' ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కమ్యూనికేషన్స్, ఐటి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌కు ఆయన లేఖ రాశారు. పలువురు ప్రతిపక్ష నేతలకు యాపిల్ నుంచి హెచ్చరికలు అందుతున్న నేపథ్యంలో అత్యవసరంగా ప్యానెల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. "ఈ పరిస్థితిని తక్కువగా అంచనా వేయలేం. ఎందుకంటే ఇది వ్యక్తిగత డేటా భద్రత గురించి మాత్రమే కాకుండా జాతీయ భద్రతకూ చిక్కులను తెచ్చిపెడుతుంది. ఈ నోటిఫికేషన్ పెగాసస్ స్పైవేర్ కుంభకోణాన్ని గుర్తుచేస్తున్నది. ఇది పాలక వ్యవస్థను విమర్శించే గొంతులను లక్ష్యంగా చేసుకుంది. ఇది మన ప్రజాస్వామ్యానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం" అని బ్రిట్టాస్ పేర్కొన్నారు. "పౌరుల ప్రాథమిక హక్కులు ప్రమాదంలో ఉన్నందున స్టాండింగ్ కమిటీ, ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించడానికి తక్షణమే చర్య తీసుకోవాలి. దర్యాప్తు చేయడం కమిటీ పరిధిలో ఉందని నేను నమ్ముతున్నాను" అని లేఖలో పేర్కొన్నారు. యాపిల్ గుర్తించిన భద్రతా ముప్పు స్వభావం, విశ్వసనీయత, ప్రభుత్వం మద్దతు ఉన్న హ్యాకర్ల ప్రమేయం, వారి ప్రేరణలు, సైబర్ భద్రతా చర్యల సమర్థతను కమిటీ పరిశీలించాలని జాన్ బ్రిట్టాస్ అన్నారు. దేశంలోని మొబైల్ ఫోన్ వినియోగదారుల గోప్యత, భద్రతను కాపాడాలని అన్నారు. "గోప్యతా హక్కు మానవ ఉనికికి పవిత్రమైనది. మానవ గౌరవం, స్వయం ప్రతిపత్తి విడదీయరానివి" అని ఆయన అన్నారు.

# యూనివర్సిటీ పోస్టుల్లో 'ఈడబ్ల్యూఎస్' రచ్చ!

(అమరావతి-): విశ్వవిద్యాలయాల్లోని పోస్టుల భర్తీలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు వివాదాస్పదంగా మారుతోంది. ఈ కోటా అమలులో కేంద్రాన్ని కాదని జగన్ సర్కారు సొంత నిర్ణయాలు తీసుకుంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల వరకూ కోటా అమలు చేసినా అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులకు ఈ రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యం కాదు. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ లేదా దానికి సమానమైన పోస్టులో కనీసం ఎనిమిదేళ్లు పనిచేసిన అనుభవం అవసరమని ప్రభుత్వం నిబంధన విధించింది. ఇక ప్రొఫెసర్ పోస్టులకైతే అసిస్టెంట్/అసోసియేట్/ ప్రొఫెసర్ పోస్టుల్లో కనీసం పదేళ్లు పనిచేసి ఉండాలని పేర్కొంది. ప్రభుత్వ వర్సిటీల్లో లేదా ప్రైవేటు సంస్థల్లో పనిచేసినా అర్హులే. అయితే అసలు మెలిక ఇక్కడే ఉంది. అసోసియేట్‌కు దరఖాస్తు చేసుకొనేవారికి నెల జీతం రూ.లక్షల్లో ఉంటుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ప్రారంభ వేతనమే రూ.57,700 ఉంది. ఈ పోస్టులో ఎనిమిదేళ్ల అనుభవం ఉన్నవారికి నెల జీతం దాదాపుగా రూ.లక్ష అవుతుంది. ఈ లెక్కన వారి వార్షిక ఆదాయం రూ.10 లక్షలు దాటుతుంది. అలాగే ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్ హోదాల్లో కనీసం పదేళ్లు పనిచేసి ఉండాలి. అసోసియేట్ ప్రొఫెసర్ ప్రారంభ జీతం రూ.1,31,100. పదేళ్ల తర్వాత వీరి జీతం రూ.1.6 లక్షలు పైమాటే. ఈ లెక్కన వారి వార్షికాదాయం దాదాపు రూ.20లక్షల వరకూ ఉంటుంది. కానీ దరఖాస్తుదారు కుటుంబ వార్షికాదాయం రూ.8లక్షల లోపు ఉంటేనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌కు అర్హులు. ఓవైపు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ రూ.8 లక్షల లోపు వార్షికాదాయం కలిగి ఉండటం ఎలా సాధ్యమో ప్రభుత్వానికే తెలియాలి.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ కోటా కింద కేటాయించిన పోస్టులకు సరిపడ అర్హులైన అభ్యర్థులు దొరక్కపోతే, వాటిని అదే సంవత్సరంలో తిరిగి ఈడబ్ల్యూఎసలో భర్తీ చేయాలని పేర్కొంది. అంతేగానీ తర్వాత ఏడాదికి క్యారీ ఫార్వార్డ్ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అయితే రెండోసారి కూడా మిగిలిపోతే వాటిని అన్‌రిజర్వ్ కోటాలో భర్తీ చేయాలని తెలిపింది. అయితే మిగిలిపోయిన పోస్టులు క్యారీ ఫార్వార్డ్ అవుతాయని తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్లలో వర్సిటీలు తెలిపాయి. దానివల్ల ఓపెన్ కేటగిరీలో పోటీపడే అభ్యర్థులు తీవ్రంగా నష్టపోనున్నారు. ఎందుకంటే కొత్తగా వచ్చిన ఈడబ్ల్యూఎస్ కోటా... ఓపెన్ కేటగిరీ నుంచే ఉత్పన్నమవుతుంది. ఫలితంగా ఓసీ కోటా 10శాతం తగ్గిపోతుంది. ఈడబ్ల్యూఎసలో మిగిలిపోయిన పోస్టులనైనా అన్ రిజర్వ్(ఓసీ)లో చూపిస్తే ఓసీ అభ్యర్థులకు కొంత మేలు జరుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా జగన్ ప్రభుత్వం అమలుకాని రిజర్వేషన్‌నే వర్తింపజేస్తామని పట్టుబట్టింది.

ఇటీవల జమ్ము కశ్మీర్‌లో ఇచ్చిన కొన్ని నోటిఫికేషన్లలో అక్కడి ప్రభుత్వం నిరుద్యోగులకు అనుకూలమైన నిర్ణయం తీసుకుంది. ఈడబ్ల్యూఎస్ కోటాలో పోస్టులు మిగిలిపోతే వాటిని అన్‌రిజర్వ్‌లో భర్తీ చేస్తామని స్పష్టంగా తెలిపింది. దీనిపై ఇక్కడి ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యా మండలి, సీఎంవో అధికారులకు కొందరు అభ్యర్థులు సమాచారం ఇచ్చారు. అయినా సరే నిబంధనలు మార్చలేమంటూ ఉన్నత విద్యాశాఖ మొండిగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ఇప్పుడు భర్తీ చేయబోతున్న పోస్టుల్లో ప్రొఫెసర్- 418, అసోసియేట్ ప్రొఫెసర్-801 పోస్టులున్నాయి. వీటిలో 10 శాతం అంటే 120 పోస్టులను అభ్యర్థులు నష్టపోనున్నారు. కాగా, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేవలం ప్రారంభ దశ ఉద్యోగాలకే వర్తిస్తుందని, ఆ తర్వాత హోదాలకు అమలు కాదని కొందరు అభ్యర్థులు వాదిస్తున్నారు. యూనివర్సిటీల్లోని టీచింగ్ పోస్టుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మాత్రమే ఈ రిజర్వేషన్ వర్తిస్తుందని, అసోసియేట్, ప్రొఫెసర్ పోస్టులకు అమలుచేయడం కోటా నిబంధనలకు విరుద్ధమని చెబుతున్నారు. ఇదే విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామం టున్నారు.

ఈడబ్ల్యూఎస్ కోటాపై జగన్ ప్రభుత్వం తొలినుంచీ నిర్లక్ష్యంగానే ఉంది. ఈ ప్రభుత్వంలో పెద్దసంఖ్యలో సృష్టించిన సచివాలయాల ఉద్యోగాల భర్తీ సమయంలో ఈ కోటాను అమలుచేయలేదు. సచివాల యాల ఉద్యోగాల్లో దీన్ని అమలుచేసి ఉంటే ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభించేవి. అప్పుడు నిర్లక్ష్యం చేసి, పెద్దగా ఉద్యోగాలు లేనప్పుడు ఈ రిజర్వేషన్లు అమలుచేస్తామని చెబుతోంది.

# 'కింగ్ ఆఫ్ క్రిప్టో'గా పేరొందాడు.. చివరకు దోషిగా తేలాడు



న్యూయార్క్: క్రిప్టోకరెన్సీ పరిశ్రమలో శామ్ బ్యాంక్‌మన్ ఫ్రైడ్ ది ఓ ప్రత్యేక అధ్యాయం. అయితే, ఆయన ఎంత వేగంగా ఎదిగారో.. అంతే వేగంగా పతనాన్ని చవిచూశారు. ఖరీదైన వాణిజ్య ప్రకటనలు, నిత్యం అత్యున్నతస్థాయి వ్యాపారులు, రాజకీయ నాయకులతో సమావేశాలు, భవిష్యత్‌లో అగ్రరాజ్య అధ్యక్షు డవుతాడనే అంచనాలు.. ఇవన్నీ న్యూయార్క్‌లోని ఓ కోర్టు తీర్పుతో అడుగంటిపోయాయి. ఆర్థిక మోసం, అక్రమ నగదు చలామణిలో ఆయనను దోషిగా తేలుస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. దీంతో ఒకప్పుడు 'కింగ్ ఆఫ్ క్రిప్టో'గా పేరొందిన ఆయన ఇప్పుడు జైలులో గడపాల్సిన పరిస్థితి నెలకొంది.

**ఎవరీ బ్యాంక్‌మన్?**

స్టాన్‌ఫోర్డ్ లా స్కూల్‌లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల కుమారుడే శామ్ బ్యాంక్‌మన్ ఫ్రీడ్. 2017లో వాల్ స్ట్రీట్‌లో ఉద్యోగం వదిలేసి అలమెడా రీసెర్చ్ పేరిట హెడ్జ్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. రెండేళ్ల తర్వాత ఎఫ్‌టీఎక్స్ పేరుతో క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్‌ను నెలకొల్పారు. తర్వాత రెండేళ్ల పాటు క్రిప్టోలో భారీ ర్యాలీ వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం బ్యాంక్‌మన్ సంపద 26 బిలియన్ డాలర్లకు చేరింది. అప్పటికీ ఆయన వయసు 30 ఏళ్లు కూడా నిండలేదు. తన సంపదతో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థులకు భారీ ఎత్తున విరాళాలు ఇచ్చారు. 2022 అమెరికా మధ్యంతర ఎన్నికల సమయంలో పార్టీ కార్యకలాపాలకు ఆర్థిక సాయం చేశారు. బహమాస్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహించిన ఫ్రీడ్.. తనదైన ఆహార్యంతో అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించారు. బిల్ క్లింటన్ వంటి హేమాహేమీలతోనూ ఆయన షార్ట్స్ ధరించి సమావేశమయ్యేవారు.

క్రిప్టోకరెన్సీపై తొలి నుంచీ అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది సురక్షితమైన పెట్టుబడి మార్గమని చెప్పడం కోసం బ్యాంక్‌మన్ భారీ ఎత్తున వాణిజ్య ప్రకటనలు ఇచ్చారు. అందుకోసం హాలీవుడ్‌కు చెందిన పెద్ద పెద్ద సెలబ్రిటీలను రంగంలోకి దింపారు. వారికి పెద్ద మొత్తం చెల్లించేందుకూ వెనుకాడలేదు.

**ఇదీ జరిగింది..**

అసలు వివాదం ఎఫ్‌టీఎక్స్, అలమెడా రీసెర్చ్ మధ్య సంబంధంతోనే మొదలైంది. వాస్తవానికి ఈ రెండు కంపెనీలు వేర్వేరని బ్యాంక్‌మన్ చెప్పేవారు. కానీ, అది వాస్తవం కాదని తర్వాత తేలింది. ఈ విషయాన్ని కాయిన్‌డెస్క్ అనే వెబ్‌సైట్ బహిర్గతం చేసింది. అలమెడా ఆస్తుల్లో చాలా వరకు ఎఫ్‌టీఎక్స్ ఆవిష్కరించిన ఎఫ్‌టీటీ క్రిప్టో టోకెన్ల రూపంలోనే ఉన్నట్లు తెలిపింది. మార్కెట్ విలువ తమ ఎఫ్‌టీటీ టోకెన్ల విలువ బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అప్పట్లో అలమెడా లెక్కగట్టింది. వాస్తవానికి టోకెన్లన్నీ ఈ ఇరు సంస్థల అధీనంలోనే ఉన్నాయి. అసలు సర్క్యులేషన్‌లో ఉన్నవి చాలా తక్కువ. అంటే అలమెడా విలువ పూర్తిగా ఊహాజనితమే.

ఈ విషయం బయటకు రాగానే ఎఫ్‌టీఎక్స్ ప్రత్యర్థి సంస్థ బైనాన్స్ వ్యూహాత్మకంగా వ్యవహరించి తమ వద్ద ఉన్న ఎఫ్‌టీటీ టోకెన్లను అన్నింటినీ విక్రయించేసింది. దీంతో మిగతా ట్రేడర్లు సైతం తమ ఎఫ్‌టీటీ హోల్డింగ్స్‌ను వదిలించుకునేందుకు ఎగబడ్డారు. ఫలితంగా ఎఫ్‌టీటీ విలువ 75 శాతానికి పైగా పడిపోయింది. అలమెడా ఆస్తుల విలువ పూర్తిగా ఆవిరైంది. మరోవైపు ఎఫ్‌టీఎక్స్ నుంచి నిధులను ఉపసంహరించుకునేందుకు మదుపర్లు ఎగబడ్డారు. కానీ, కస్టమర్లు, ఇన్వెస్టర్ల ఫండ్లను అప్పటికే ఎఫ్‌టీఎక్స్ అక్రమంగా అలమెడా లోన్ల కోసం తనఖా కింద తరలించింది. తద్వారా అలమెడా నష్టాలను పూడ్చేందుకు ప్రయత్నించారు. అలాగే రాజకీయ విరాళాలు, బహమాస్‌లో విలాసవంతమైన లైఫ్‌స్టైల్ కోసం వినియోగించారు. కానీ, మదుపర్లు ఒక్కసారిగా విత్‌డ్రాలకు ఎగబడడంతో ఎఫ్‌టీఎక్స్ వద్ద మదుపర్లకు చెల్లించేందుకు నిధులు లేవు. మరోవైపు అలమెడా దగ్గర ఉన్న టోకెన్లకు విలువ లేకుండా పోయింది. ఫలితంగా దివాలా పరిష్కార ప్రణాళికకు దరఖాస్తు చేసుకుంది. ఈ వ్యవహారంలో బ్యాంక్‌మన్‌తో పాటు మరో ముగ్గురూ ఉన్నారు. వారంతా తప్పులను కోర్టు ముందు అంగీకరించారు. బ్యాంక్‌మన్ ఆదేశాల మేరకే తాము నడుచుకున్నట్లు తెలిపారు. కస్టమర్లను మోసం చేయడం, అక్రమ నగదు చలామణి సహా మొత్తం ఏడు అభియోగాల్లో బ్యాంక్‌మన్ దోషిగా తేలారు. దాదాపు 10 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక నేరం సంభవించినట్లు తేల్చారు. ఇది అమెరికా చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక మోసాల్లో ఒకటని కోర్టు వ్యాఖ్యానించింది.

## 18 వ వార్డు మూలపాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన అక్కరమాని వెంకట్రావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 18 వ వార్డు మూలపాలెం గ్రామంలో జై దుర్గ బాయ్స్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి హాజరైన విశాఖ తూర్పు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు గారు ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకుడు ఉమ్మడి కళ్యాణ్, సొసైటీ ప్రెసిడెంట్మారుపల్లి పరదేశి స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు జై దుర్గా బాయ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు

అమరావతి: కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిలారెడ్డి మద్దతివ్వడంతో ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... "జగన్మోహన్‌రెడ్డిని ఏ పార్టీ వేధించి అక్రమ కేసులు పెట్టారో ఆ పార్టీతో షర్మిల కలిశారు. షర్మిల ఓ పార్టీకి అధ్యక్షురాలు.. ఆమె నిర్ణయాలు ఆవిడ ఇష్టం. మాకు ఈ రాష్ట్రానికి చెందిన విషయాలే ముఖ్యం. కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ కుటుంబాన్ని వేధించింది.. ఇబ్బందులు పెట్టిందని అందరికీ తెలుసు. జగన్‌పై అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టింది. చంద్రబాబుపై ఎందుకు తక్కువ కేస్‌లు పెట్టారని అడగాలి. ఇసుకలో ఉచితంగా మార్కెట్‌లో లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ మీద మాత్రమే దొరికిందా చెప్పాలి. ఉచితంగా అంటే క్రేన్ లు , బోట్లతో ఎవరు తోడారు. ఎన్‌జీటీ ఎందుకు ఫైన్ విధించింది. మద్యంలో కూడా ప్రివిలేజ్ కేస్ వేసి తర్వాత దాన్ని తీసేస్తారు. ఈ వ్యవహారం లో ఆధారాలు ఉన్నాయి కాబట్టి కేస్ పెట్టారు. ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి కేవలం చంద్రబాబు ఫ్యామిలీకి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆమె కూడా వారం పది రోజుల నుంచే ఇలా మాట్లాడుతున్నారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## రైళ్ల రద్దు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాల్టెయిర్ డివిజన్‌లోని రాయగడ-విజయనగరం సెక్షన్‌పై రాతి పలకల వంతెనల పునర్నిర్మాణానికి సంబంధించి కట్ & కవర్ పద్ధతిలో ఆర్‌సిసి సెగ్మెంటల్ బాక్సులను ఉంచడం ద్వారా భద్రత సంబంధిత ఆధునికీకరణ పనులను సులభతరం చేయడానికి రైళ్లు రద్దు చేయబడ్డాయి/షార్ట్-టర్మినేట్/షార్ట్-ఆరిజిన్ చేయబడ్డాయి. వివరాలు ఇలా ఉన్నాయి.

1. 05.11.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నెం. 08504 విశాఖపట్నం-రాయగడ పాస్ స్పెషల్ రద్దు చేయబడుతుంది
2. రైలు నెం. 08503 రాయగడ-విశాఖపట్నం పాస్ స్పెషల్ 06.11.2023న రాయగడ నుండి బయలుదేరుతుంది.
3. రైలు నెం. 08546 విశాఖపట్నం-కోరాపుట్ ప్యాసింజర్ స్పెషల్ 06.11.2023న విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.
4. రైలు నెం. 08545 కోరాపుట్-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ 06.11.2023న కోరాపుట్ నుండి బయలుదేరుతుంది.
5. రైలు నం. 18512 విశాఖపట్నం-కోరాపుట్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ 06.11.2023న విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.
6. 07.11.2023న కోరాపుట్ నుండి బయలుదేరే రైలు నెం. 18511 కోరాపుట్-విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

రైళ్ల షార్ట్ టర్మినేషన్

1. 05.11.2023న గుంటూరు నుండి బయలుదేరే రైలు నెం. 17243 గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్ విజయనగరంలో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది.
2. రైలు నెం. 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ రాయగడకు బదులుగా 06.11.2023న విజయనగరం నుండి బయలుదేరుతుంది.

## కొత్తకోట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సామర్థ్య సర్వే పరీక్ష



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలోని కొత్తకోట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సామర్థ్య సర్వే పరీక్ష శుక్రవారం నిర్వహించడం జరిగింది. స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే 2023 లో భాగంగా ఈ పరీక్ష దేశవ్యాప్తంగా నేడు జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు కుసుమంచి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,6, 9 తరగతుల విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగిందని ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలు అంతరాలను గుర్తించడం జరుగుతుందని బోధన అభ్యాసంలో లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడానికి ఈ పరీక్ష తోడ్పడుతుందిని ఆయన తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికల వేళ.. డ్రైవర్ వద్ద రూ.5కోట్ల నగదు స్వాధీనం



రాయ్‌పుర్: అసెంబ్లీ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. భిలాయ్‌లోని ఓ డ్రైవర్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపింది. ఈ క్రమంలో భారీగా నోట్ల కట్టలను ఈడీ గుర్తించింది. ఆ నగదు మొత్తం రూ.1.8కోట్లుగా పేర్కొంది. రాయ్‌పుర్‌లోని ఓ హోటల్‌లోని అతడి కారులో రూ.3.12 కోట్లు కలిపి మొత్తంగా రూ.5కోట్లు సీజ్ చేసినట్లు తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లో వీటిని సరఫరా చేసేందుకు దుబాయ్ నుంచి వచ్చిన ఇతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నగదు మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

యూఏఈ నుంచి వచ్చిన ఆసీం దాస్ అలియాస్ బప్పాను ఈడీ అధికారులు రాయ్‌పుర్ లోని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లుగా భావిస్తున్నారు. ఇతడి వాహనంలో రూ.3.12 కోట్లను సీజ్ చేశారు. అదే సమయంలో భిలాయ్‌లోని ఓ రహస్య ప్రదేశంలో దాడి చేశారు. అతడి ఇంటికి తాళం ఉండటంతో వాటిని పగలగొట్టిన అధికారులు లోనికి ప్రవేశించారు. అనంతరం పరిశీలించగా బెడ్, బాత్‌రూమ్‌లలో భారీ సంఖ్యలో నోట్ల కట్టలు గుర్తించారు. వాటి విలువ రూ.1.8కోట్లుగా ఉన్నట్లు తేల్చారు. మొత్తంగా ఈ రూ.5కోట్లు మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలకు చెందినదిగా అంచనాకు వచ్చారు. భిలాయ్‌కు చెందిన ఓ కౌన్సిలర్ వద్ద గతంలో ఇతడు డ్రైవర్‌గా పనిచేసినట్లు సమాచారం.

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీ స్థాయిలో నగదు సరఫరాకు ప్రయత్నం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఈడీకి అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పలు బినామీ అకౌంట్లను గుర్తించినట్లు సమాచారం. వాటిలోని నగదు కలిపితే ఈ మొత్తం రూ.10కోట్ల వరకు ఉండనున్నట్లు అంచనా. ఇందులో కొందరు ప్రభుత్వ అధికారుల ఖాతాలు కూడా ఉండటం గమనార్హం. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లుగా ఉన్న సౌరభ్ చంద్రశేఖర్, రవి ఉప్పల్‌లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. ప్రస్తుతం వారు యూఏఈ కేంద్రంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

## సుమాంజలులు!

అమ్మా భవానీ! కాళికా! కనకదుర్గా!
నవదుర్గలమాతా! శైలపుత్రీ!
స్కందమాతా!మహాగౌరీ! బ్రహ్మచారిణీ!
కాత్యాయనీ, కాళరాత్రి, చంద్రఘంటా!
కుష్మాండా, సిద్ధిదాత్రి, చండికా
కామాఖ్య పీఠధారిణీ, త్రిచోటానీవే
మణిపుర నివాసినీ, హాసినీ, విలాసినీ,
అనకాపల్లి నూకాంబికా
వైశాఖనగర సామ్రాజ్ఞి కనక మహాలక్ష్మి
విజయనగరం పరిపాలినీ పైడితల్లీ
రాజగ వేల్పుమజ్జిగౌరమ్మ
ఇంద్రకీలాద్రినివాసినీ కనకదుర్గా
భీమవరపు గ్రామదేవత మావుళ్ళమ్మా
పెనుగొండ స్వయంభూ వాసవీమాతా
అవనిగడ్డ మోపిదేవిగ
తెలంగాణా సమ్మక్క, సారక్కా,
అరసవిల్లి ఉషాపద్మినీ, ఛాయాదేవి
శంబరగ్రామపోలమాంబవై
రామపురగ్రామనివాసినీ నల్లమారమ్మా
ఆదిపరాశక్తివై దేశాన్ని, రాష్ట్రాన్ని
నీకనుసన్నల పరిపాలిస్తున్న
నీకివేమా నమ: సుమాంజలులు!

జిఎస్‌కె సాయిబాబా
సెల్: 7416511995

# భారతీయ సంస్కృతి రష్యా తరహాలో కదులుతోంది



భారతీయ సంస్కృతి రష్యా తరహాలో కదులుతోంది, పింప్రీ చించ్‌వాడ్ పట్టణానికి చెందిన బాలికలు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు భరతనాట్యం పాఠాలు చెబుతున్నారు.

హాలు నిండా జనం.. వేదికపైనే భరతనాట్యం పాఠాలు చెప్పడం మొదలుపెట్టారు... ఈ దృశ్యం భారతదేశంలో కాదు రష్యాలోని పెర్మ్ నగరంలో రష్యాలోని పెర్మ్ నగరానికి చెందిన స్థానిక స్వయంప్రతిపత్త సంస్థ సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వైద్య విద్య కోసం అక్కడికి వెళ్లిన భారతీయ బాలికలు తమ కళలను ప్రదర్శించాలని ఆహ్వానించారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను భారతీయ నృత్యం చూడటానికి తీసుకువచ్చారు. పింప్రి-చించ్‌వాడ్ పట్టణానికి చెందిన విద్యార్థిని వైష్ణవి మహేష్ చేతే అక్కడ వైద్య విద్యను అభ్యసిస్తోంది. వైష్ణవి మరియు ఆమె తోటి విద్యార్థులు శ్రీజేని, కటిక మహాపాత్ర మరియు రష్యన్ టీచర్ స్వెత్లానా భరతనాట్యం ప్రదర్శించారు. స్థానిక మీడియా ఆమెను ఇంటర్వ్యూ చేసి భరతనాట్యం గురించి తెలుసుకుంది.రష్యాలో మెడిసిన్ చదువుతున్న పింప్రి-చించ్వాడ్ సాంగ్వీ విద్యార్థిని వైష్ణవి మాట్లాడుతూ.. రష్యన్ పౌరులు భారతీయ సంస్కృతి, ఆభరణాల పట్ల విపరీతంగా ఆకర్షితులవుతున్నారు. ఇక్కడి ఉపాధ్యాయులు కూడా మా దగ్గర భరతనాట్యం నేర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో అక్కడి చిన్నారులు మా నుంచి కొన్ని స్టెప్పులు నేర్చుకుని వాటిని వెంటనే ప్రదర్శించారు. భరతనాట్యం కోసం మేము వేసుకున్న నగలు కూడా నచ్చి మా దగ్గర కొన్నారు. ఇక్కడ చదువుతున్నప్పుడు, మనకు భారతీయ శాస్త్రీయ నృత్యం, పాటలు మరియు వాయించడం తెలుసునని తెలిసిన వారు మా నుండి నేర్చుకోవాలని పట్టుబట్టారు. రష్యన్ పౌరులు భారతీయ సంస్కృతిని చాలా ఇష్టపడతారు మరియు మరింత తెలుసుకోవడానికి ఎల్లప్పుడూ ఆసక్తిని కలిగి ఉంటారు.

## లక్షలు వసూళ్లు చేసిన వైనం- అధికారులకి భద్రత అవసరం లేదు

### కాసులే ముఖ్యం అంటూ ప్రచారం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాకలో దీపావళి ముసుగులో జరుగుతున్న దందాపై అధికారులు విచారణ మొదలు పెట్టి నట్టు సమాచారం. కార్పొరేటర్ సిఫార్సు లేఖ, ఎమ్మెల్యే సిఫార్సు లేఖ చూపించి లక్షలు దండుకుంటున్నారు. గాజువాకలో కొంత మంది వ్యక్తులు ప్రతి యేటా ఈ తరహా దందాకి పాల్ప 'డుతున్నారని అధికారులు గుర్తించారు అని తెలుస్తుంది.. వ్యాపారాలు నష్టపోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధమ వుతున్నట్టు సమాచారం. నకిలీ పత్రాలు చూపించి అనుమతులు తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. వీళ్ళు సమర్పించిన పత్రాలను వెలుగులోకి వస్తుంది. నలభై స్టాల్స్ కి అనుమతులకి అప్లై చేసి, ఎటువంటి అనుమతులు రాకుండానే మొత్తంగా అరవై స్టాల్స్ ని పెట్టి అడ్డంగా వసూళ్లు చేస్తున్నారు. చుట్టు ప్రక్కల ఇల్లు, పాఠశాలలు, పబ్లిక్ స్థలాలు ఉన్న కూడా అధికారులు అనుమతులు ఇవ్వడం కొసమెరుపు. ఒక్కొక్క స్టాల్ వద్ద అరవై వేలు వసూళ్ల చేయడం తీరా అందరికి కలిపి పది వేలు ఖర్చు చేయడంతో ఒక్కొక్క స్టాల్ వద్ద యాభై వేలు మిగిలిపోవడంతో సంవత్సరంలో రెండు రోజులు హడావుడికి ప్రతి ఏడాదికి నలభై లక్షలు అడ్డంగా బుక్కేస్తున్నారు. ఇప్పుడు ఈ దందా అందరికి తెలిసిపోవడంతో వీళ్ళలో గొడవలు కూడా జరుగుతున్నాయి. ప్రశాం తంగా ఉండే గాజువాకలో దీపావళి దందాతో లా అండ్ ఆర్డర్ గాడి తప్పనుంది అని ప్రజలు వాపోతున్నారు. ప్రమాదం. జరిగితే కనీసం మంటలను అదుపు చేయడానికి సరైన పద్ధతులు కూడా ఉండవు. నివాసలకి దూరంగా బాణాసంచా అమ్మకాలు జరగాలి కానీ గాజువాకలో భద్రత నిబంధనలకి వ్యతిరేకంగా పిల్లలు ఆడుకునే ఆట స్థలంలో బాణాసంచా విక్రయ స్టాల్స్ పెట్టడం స్థానిక ప్రజలు కూడా వ్యతిరేకిస్తున్నారు. ప్రజల స్పందన తీసుకోకుండా కాసుల కక్కుర్తిలో అడ్డదారిలో అవినీతి అక్రమా అనుమతుల పై ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకి తూట్లు పొడుస్తున్న దందా చేస్తున్న వ్యక్తులకి, అడ్డదారిలో అనుమతులు మంజూరి చేస్తున్న ఉద్యోగులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అనంత సాహితీ వేదిక వారిచే విజేతగా ఎంపిక కాబడిన నా కవిత

శీర్షిక:- ఆవమ్మ (చిత్రకవిత)

'అ' అంటే అమ్మని,' ఆ 'అంటే ఆవనీ
చదువుకున్న బాలకునికి తానౌతా అమ్మ అనీ
అమ్మతనం ,కమ్మదనం కలిపి పాలనియ్యాలనీ
కన్నపేగు కదలగా ఆవు అమ్మ అయ్యేరా
చాటెలే 'గో' ' మాత అమ్మ ప్రేమను తన సాక్షిగా
మాతృత్వానికి యిలలో జాతిభేదమే లేదనీ
అమ్మ, ఆవు కన్నమిన్న సాధుమూర్తి ఎవరనీ
మమతాసమత,సహనాలు ఆవు,అమ్మలో కలవనీ
మనకు తెలియచెప్ప వచ్చె గోమాత అవనికీ
యిది తెలిసిమసలాలీ,'అమ్మావు' అనాలీ
ఆవు మనయింటి పెరటి లక్ష్మి ఒక్కటే కాదురా
మనలను పునీతులను జేయ వెలసిన కల్ప
వల్లి రా!

అమ్మలేని లోటు మనకు తీర్చేదే ఆవు కదా
'అంబా'అని అంటూ,"నీకు నేనే సదా అమ్మను అంటోంది
ఆవు కదా
బిడ్డకయ్యే ఆకలి, అమ్మకే ఎరుక సదా!
కడుపునిండ పాలిచ్చే అవే అమ్మ కదా!
అమ్మ రెండు పాదాలు,ప్రేమమమతరూపాలు
ఆవు నాల్గు పాదాలు ,ధర్మార్థకామమోక్షాలు
సాధుత్వాన సంఘహితముకోరి మసలమనీ
అమ్మైనా,ఆవైనా కోరేదిఅదే సదాశయమనీ

అమ్మ పాలు తాగి, ఆమ్మరొమ్ము గుద్దకురా !
'ఆవమ్మ'ఖ్యాతి మరచి వృద్ధాశ్రమకబేళాకు పంపకురా !

పెట్టడమే అమ్మకు,పాలీయడమే ఆవుకు తెలుసు గాని
మరియేదీ తెలియదురా, వేరేవీ కోరవురా
నీక్షేమాన్నే కోరురా!'దేవతలే అమ్మ,ఆవులురా

'అ" ' ఆ' ల చదువునేర్చి, అమ్మ,ఆవులను
నిరాదరించకోయ్
'గో" శాలలో గోమాతయే, ' అమ్మ' రూపమనీ మరువకోయ్

దేవరకొండ ఎస్ వి రమణారావు:రాజోలు

## కోర్టు ధిక్కరణ వ్యాజ్యాల్లో రెండో స్థానంలో ఏపీ




న్యాయస్థానాలను ధిక్కరించడం సీఎం వైఎస్ జగన్ హయాంలో సర్వసాధారణ అంశంగా మారిపోయింది. గత నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు తూట్లు పొడిచారని చెప్పడానికి.. దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న ధిక్కరణ వ్యాజ్యాల్లో ఏపీ రెండో స్థానంలో ఉండడమే నిదర్శనం. కోర్టు ఉత్తర్వులంటే రాష్ట్రంలోని ఉన్నతాధికారులు బొత్తిగా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. అనేక సందర్భాల్లో న్యాయమూర్తులు చేసిన ఘాటు వ్యాఖ్యలు సైతం వారిలో చలనం తీసుకురాలేకపోయాయి.

## 17వ వార్డులో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 3వ జోన్ 17వ వార్డు పరిధిలోని ఇసుకతోట, శివాజీ పాలెం, నేతాజీ పార్కు తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, వార్డ్ కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజుతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. విశాఖ ప్రజలకు కనీస మౌలిక వస్తలు కల్పించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 17 వార్డు ఇసుక తోటలో సుమారు రూ .48.53 లక్షల వ్యయంతో బరియల్ గ్రౌండ్ నిర్మాణానికి, శివాజీ పాలెం లో సుమారు రూ. 8.30 లక్షల వ్యయంతో గ్రౌండ్ ప్రహరీ నిర్మాణానికి, అలాగే సుమారు రూ .17.19 లక్షల వ్యయంతో నేతాజీ పార్క్ ఆధునికరణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమము అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సఫలీకృతుడయ్యారని, విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్ బుల్లయ్య డిగ్రీ కళాశాలలో డ్రగ్ వ్యతిరేక అవగాహన క్యాంపెయిన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.ఎ.ఎన్ నంద మరియు వ్యవస్థాపక & జనరల్ సెక్రటరీ టివిడి దాస్ తమ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన క్యాంపెయిన్ నిర్వహించడానికి అనుమతి కోరుతూ డాక్టర్ ఎల్.బుల్లయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చక్రవర్తిని కలిశారు.

# జిల్లా నలుమూలల నుంచి బయలుదేరిన ఎం.వి.ఆర్ ఉచిత తీర్థయాత్ర బస్‌లు

## ఎలమంచిలి, నర్సీపట్నం నుండి మొదలు

## జెండా ఊపి ప్రారంభించిన ముత్యాల వెంకటేశ్వరావు(ఎం వి ఆర్)







**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య తీర్థయాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా నర్సీపట్నం నియోజవర్గం లోని చెరువులు గ్రామం నుండి అదేవిధంగా పట్టణంలోని నరసింగరావు పేటలోని ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం నుండి ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మిక వేత్త ముత్యాలవెంకటేశ్వరరావు నేతృత్వంలో ఉచిత నిత్య తీర్థ యాత్ర బస్ బయలుదేరింది.ఈ మేరకు సేవాపరుడు ముత్యాల వెంకటేశ్వరరావు జెండా ఊపి బస్సు యాత్ర ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక భక్తులతో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయదర్శనములకుబస్ లు బయలు దేరాయి.దీనిలో భాగంగా ఈ యాత్ర లోపాల్గొన్న భక్తులకు ఉద యం పూట అల్పాహారం మధ్యా హ్నం భోజనం సదు పాయంతో పాటు రాత్రి వేళకి కూడా అల్పాహారం ను సమకూర్చారు ఎక్కడికక్కడ తాగు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, సంజూ బాబు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి టికెట్ల పై కీలక ప్రకటన



డిసెంబర్ 23వ తేదీన శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని వైభవంగా నిర్వహించనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 23వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకూ 10 రోజుల పాటు భక్తులకు టీటీడీ వైకుంఠ ద్వార దర్శనం కల్పించనుంది. గతం కంటే పెద్ద సంఖ్యలో భక్తులకు దర్శనం అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ఇందు కోసం టికెట్ల అందుబాటులో ఉంచనున్నట్లు ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు.









# ఢిల్లీ వాయు కాలుష్యం: పొగమంచుతో రాజధాని



న్యూఢిల్లీ: నవంబర్ 3, 2023న న్యూఢిల్లీలో, పొగమంచుతో కూడిన వాతావరణ పరిస్థితుల మధ్య పొగతో కప్పబడిన రహదారిపై ప్రయాణికులు.

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం, ముండ్కా అత్యధిక వాయు నాణ్యత సూచిక (498) నమోదు చేయడంతో ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత నవంబర్ 3 ఉదయం 'తీవ్రమైన' కేటగిరీ కింద పడిపోయింది. గాలి నాణ్యత క్షీణించడంతో, దట్టమైన పొగమంచు దేశ రాజధాని స్కైలైన్‌ను కప్పేసింది.

CPCB ప్రకారం, లోధీ రోడ్ ప్రాంతంలో AQI 438 వద్ద, జహంగీర్‌పురిలో 491 వద్ద, RK పురం ప్రాంతంలో మరియు IGI విమానాశ్రయంలో వరుసగా 486 మరియు 473 వద్ద నమోదైంది. AQI 0 నుండి 100 వరకు మంచిగా పరిగణించబడుతుంది, అయితే 100 నుండి 200 వరకు అది మధ్యస్థంగా ఉంటుంది, 200 నుండి 300 వరకు అది పేలవంగా ఉంటుంది మరియు 300 నుండి 400 వరకు ఇది చాలా పేలవంగా మరియు 400 నుండి 500 లేదా అంతకంటే ఎక్కువ వరకు పరిగణించబడుతుంది. తీవ్రమైనది, ఇది ఆరోగ్యకరమైన వ్యక్తులను ప్రభావితం చేస్తుంది మరియు ఇప్పటికే ఉన్న వ్యాధులతో ఉన్నవారిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.






# కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ముగిసిన రాజశ్యామల యాగం



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయింది. తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేసామని స్పష్టం చేసారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కేసీఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కేసీఆర్ నుదుట దిద్దారు

**వేదోక్తంగా మహా పూర్ణాహుతి**

యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చింది. వేకువజాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్త సమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేసారు. మహా పూర్ణాహుతిలో కేసీఆర్ దంపతులతో పాటు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కేసీఆర్ దంపతులు పూజలు చేసారు. అష్టదిక్పాలకులకు ఆర్ఘ్యం సమర్పించారు. అనంతరం పూర్ణాహుతి జరిపారు. కేసీఆర్ దంపతులు ధరించిన కంకణాలను విసర్జించడం ద్వారా యాగం పూర్తయింది. అనంతరం స్వరూపానందేంద్ర స్వామికి పాదపూజ చేసి కేసీఆర్ పుష్పాభిషేకంతో గురు వందనం సమర్పించారు. ఈసందర్భంగా శూలినీ దుర్గ కవచంతో అభిమంత్రించిన రక్షను స్వరూపానందేంద్ర స్వామి కేసీఆర్‌కు కట్టారు. అలాగే విశాఖ శ్రీ శారదాపీఠం నుండి ప్రత్యేకంగా రప్పించిన రాజశ్యామల అమ్మవారి శేష వస్త్రాలను స్వరూపానందేంద్ర స్వామి కేసీఆర్ దంపతులకు అందించారు. శుభానికి సూచికగా పండితులంతా పసుపు వస్త్రాలను ధరించి యాగానికి హాజరయ్యారు.

# 51వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వార్డు మాధవదార,వుడా కోలని,రాజీవ్ నగర్,చిట్టిబాబు కోలనిలో 1కోటి 76లక్షల 95వేలు రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు,సీసీ రోడ్లు,సీసీ డ్రైన్లు మరియు పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం మాధవదార వుడా కోలనిలో 51వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ గారు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమలో ముఖ్య అతిధిగా నగర మేయర్ హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ మచ్చి రాజు, డీఈ భరణి, ఏఈ రత్నా కర్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్, సీనియర్ మహిళ నాయకురాలు పేడాడ రమణికుమారి, డైరెక్టర్లు పైడి శ్రీను,దిడ్డి రమేష్,ప్రసన్న రెడ్డి,51వార్డు నాయకులు పైడి ప్రతాప్,

తిరుమల రావు,అంబటి శైలేష్,మెట్ట దమయంతి,కరిమిరెడ్డి శ్యామ్, రత్నం, వరలక్ష్మి,పి చంద్రశేఖర్ రెడ్డి,రాజేశ్వర రావు, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.


జై బ్రాహ్మణ! జై పురోహిత !!

ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య

రిజిష్టర్ నెంబర్ : 53/2020

డోర్ నెం. 12-08-09/ఎ, సోమగుండం ఉత్తరం వీధి,
గునుపూడి, భీమవరం-534 201, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

★ పౌరోహిత్యం బ్రాహ్మణ కుల వృత్తిగా ప్రభుత్వం గుర్తించాలి ★



ఆహ్వానము

ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సభ్యులకు, యావన్మంది బ్రాహ్మణులకు బంధుమిత్రులకు...
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య వారు నమస్కరిస్తూ హృదయపూర్వక ఆహ్వానము

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా బ్రహ్మశ్రీ వేదమూర్తులైన పేరి కామేశ్వరరావు ది. 10-11-2023 శుక్రవారం ఉదయం గం. 10-08 ని॥లకు విజయవాడ, గొల్లపూడిలో గల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ భవన ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య హక్కులు సాధించుకోవడానికి, లక్ష్య సాధనకు శ్రీ పేరి కామేశ్వరరావు గారు చేదోడు వాదోడుగా ఉంటూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చిన విషయం మీకందరికి తెలిసినదే.

కావున తామెల్లరూ ఈ సమాచారం మన తోటి బ్రాహ్మణులు అందరికి తెలియచేసి, తామందరు బంధుమిత్ర సపరివారంగా విచ్చేసి ప్రమాణస్వీకారోత్సవ మహాసభ ను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

విందు : ఉదయం 11-30 నుండి సభా ప్రాంగణం వద్ద

విన్నపము : సమయాభావం వలన ప్రత్యక్షంగా ఆహ్వానించలేకపోతున్నందుకు మన్నించి ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలి. కార్యక్రమానికి వచ్చేవారు దయచేసి ముందుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగారికి తెలియచేస్తే మీకు తగిన ఏర్పాట్లు చేయగలరు.

| | | | |
|---|---|---|---|
| పాదిల నారాయణమూర్తి<br>రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు<br>సెల్ : 94404 57161 | టి.వి.విద్యాధర శాస్త్రి<br>రాష్ట్ర అధ్యక్షులు<br>సెల్ : 96183 90488 | మేడవరపు లక్ష్మణ రావు<br>రాష్ట్ర ప్రధాన కార్యదర్శి<br>సెల్ : 99480 58704 | దీక్షితుల రామకృష్ణ<br>రాష్ట్ర కోశాధికారి<br>సెల్ : 99632 14189 |

| | | | | |
|---|---|---|---|---|
| నాగభట్ల రవిప్రసాద్ శర్మ<br>రాష్ట్ర అధికార ప్రతినిధి<br>సెల్ : 98496 44369 | బంకుపల్లి అంజనీకుమార్ శర్మ<br>రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు<br>సెల్ : 89775 85886 | బళ్ళమూడి దివాకర్ శాస్త్రి<br>రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి<br>సెల్ : 94402 21591 | పురాణం శేషు<br>రాష్ట్ర ప్రచార కార్యదర్శి<br>సెల్ : 77804 05770 | పాణ్యం శ్రీనివాస శర్మ<br>రాష్ట్ర ఉపాధ్యక్షులు<br>సెల్ : 94403 93036 |

అభినందనలతో : యామిజాల నరసింహమూర్తి, మాజీ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, సెల్ : 99126 26900


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676